THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

సంపుటి 18 సంచిక 224 | హైద్రాబాదు గురువారం 26 ఆగస్టు 1965 4 పేజీలు 7 పైసలు | స్థాపితం: 1926 రి. నెం. 92

తేరళలో కమ్యూనిస్టు వలంటీర్ల పికెటింగ్

త్రివేండం, ఆగస్టు 25: కమ్యూనిస్టు డిటెన్యూలను విడుదల చేయాలి లేక విచారణకు పెట్టాలని జైళ్ళలో వారికి మంచి సౌకర్యాలు కల్పించాలని కోరుతూ కేరళలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల ముందు వామపక్ష కమ్యూనిస్టులు పికెటింగ్ జరుపగా 1120 మందిని పోలీసులు తమ అదుపులోనికి తీసుకున్నారు. ఈ వలంటీర్లలో చాలామందిని పోలీసులు తర్వాత వదలి వేశారు.

గొప్ప తగ్గింపు అమ్మకం

కంచి, ధర్మవరం, కెనారస్, బెంగుళూరు, అర్ని, మైసూర్ కథాన్ పట్టుచీరెలు మరియు కాటన్ చీరెలు, కోయంబత్తూరు, వొరయూర్, గుంటూరు, గద్వాల, మధుర, అస్సాం, చందేరి, అన్ని రకముల పట్టుకణుముల పీసెస్,

15% నుంచి 30% తగ్గింపు సెప్టెంబర్ 15 వరకు మాత్రమే

బెజుగం వెంకయ్య (B VENKAIAH)

బట్టల వ్యాపారస్తులు, రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాద్ ఫోన్: 72848 (Kuchi) రెసిడెన్సీ: 78885

యుద్ధవిరమణ రేఖనిదాటి పాక్ విద్రోహుల తరిమివేత

పాక్ ఆక్రమిత భూభాగంవైపు భారతదళాలచే రెండుస్థావరాల ఏర్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 25

భారత రక్షణ దళాలు కాశ్మీర్‌లోని యుద్ధ విరమణ రేఖని దాటి రెండుచోట్ల నూతన స్థావరాలను నెలకొల్పుతున్నాయి.

పాక్ దుండగులందరిని వెనక్కి తరిమి కొట్టడానికి ఈ నూతన స్థావరాలను నెలకొల్పడము జరిగిందని నేడు పార్లమెంటు ఉభయ సభలలో రక్షణ మంత్రి శ్రీ వై. బి. చ్యవన్ చేసిన ప్రకటనకు సభ్యులందరు హర్షధ్వానాలు చేశారు.

ఈ రెండు స్థానాలను నెలకొల్పడములో మన దళాలు పాక్ శత్రువుల నుండి వివిధ ఆయుధాలను స్వాధీనము చేసుకున్నాయని రక్షణ మంత్రి వివరించారు. పాక్ దుండగులనుండి పలు చోట్ల యుద్ధ పరికరాలను ఇంకా మన వాళ్ళు స్వాధీనము చేసుకుంటూనే ఉన్నారని తెలుస్తున్నది.

ప్రతిపక్ష సభ్యులు ఇంకా వివరాలు ఇవ్వవలసిందని కోరినప్పుడు కాంగ్రెస్ సభ్యులు వేరే వివరాలను వెల్లడించ వద్దని కోరలు వేశారు.

ఇదే సమాచారాన్ని డిప్యూటి రక్షణ మంత్రి డా॥ డి. యస్. రాజయ్యపథలో ప్రకటించారు.

స్వల్పంగా పాక్ దళాల ప్రతిఘటన

మన రక్షణ దళాలు ఆజాద్ కాశ్మీర్‌లోకి ప్రవేశించి రెండు స్థావరాలను నెలకొల్పడానికి ప్రయత్నించినపుడు పాక్ దుండగులు మన దళాలపై స్వల్పంగా కాల్పులు జరిపారు.

భారత దళాలు యుద్ధవిరమణ రేఖని దాటి ఆవలివైపు ఆక్రమించిన రెండుస్థావరాలు రెండు ప్రధాన మార్గాలపైగలవు. ఈ మార్గాలగుండానే పాకిస్థాన్ విద్రోహులు భారత భూభాగంలో ప్రవేశిస్తున్నారు ఈ రెండు స్థావరాలు యుద్ధవిరమణ రేఖ యొక్క ఒకే విభాగంలోనివైనా ఇవి పరస్పరం చాలాదూరంలోనే ఉన్నవి ఇవి పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో యుద్ధ విరమణ రేఖకి రెండుమైళ్ల దూరంలో ఉన్నాయి. వీని ఆక్రమణలోగల ఉద్దేశం పాకిస్థాన్ వైపునుండి భారత భూభాగంలో దుండగుల ప్రవేశాన్ని నిరోధించడమేకాక కాశ్మీర్‌లో ప్రవేశించిన పాక్ దుండగులు తిరిగి తమ భూభాగంలోనికి పారిపోకుండా నిరోధించడమై ఉన్నది.

నిన్న యుద్ధ విరమణ రేఖను మన దళాలు దాటుతున్నప్పుడు మన సైనికులు 7 గురు పాక్ దుండగులను కాల్చి వేశారు. అందులో ఇద్దరు పఠానులు కూడా ఉన్నారు.

ఆగస్టు 5 నుండి ప్రారంభమైన పాక్ దుండగుల ఏరివేతలో నిన్న మన సైనికులు పెద్ద యెత్తున ఆయుధాలను-మందు గుండు సామగ్రిని శత్రువులనుండి స్వాధీనము చేసుకున్నారు. ఈ ఆయుధాలలో 15 మిల్లి మీటరు రాకెట్లు, 20వేల రౌండ్ల మందుగుండు సామగ్రి, మీడియమ్ మెషిన్ గన్‌లు, 184 హాండ్ గ్రెనేడ్‌లు మొదలైనవి కలవు.

గురాయిస్ విభాగములో మొన్న మన గస్తీ దళాలు ఇద్దరు దుండగులను చంపి, 5 గురిని గాయపర్చాయని అలస్యముగా అందిన వార్తలు తెలుపుతున్నాయి.

యుద్ధ విరమణరేఖ అవతలి నుండి కాల్పులు కొనసాగుతూనే ఉన్నాయి. మొదటి సారిగా పాక్ దుండగులు 120 మి. మి. భారీ మోర్టార్లను ప్రయోగించారు. ఈలాంటి మోర్టార్లను సాధారణముగా రెగ్యులర్ ఆర్మీవాళ్ళు ప్రయోగిస్తారు.

ఆగస్టు 22న నిన్న మెంధార్ విభాగములో, ఛాంబ్ విభాగములో జరిగిన ఘర్షణలలో మన దళాలు దుండగులకు తగిన జవాబు చెప్పాయి.

28 ఆగస్టున నౌషేరా విభాగంలో కాల్పుల విరమణ రేఖను దాటి రెండు పాకిస్తానీ జెట్ విమానాలు, మరో రెండు ఇతర విమానాలు భారత గగన తలాన్ని అతిక్రమించాయి.

భారత దళాలు తీవ్రముగా ప్రతిఘటించిన ఫలితముగా పాక్ దుండగులు ఆహోర సామగ్రి, మందుగుండు సామగ్రి అంతా అయిపోయి అస్తవ్యస్తులై వెనక్కి పారిపోయారు. పాకిస్తానీ ఖాలిద్ దళము కమాండర్ మేజర్ మెహరాజ్‌దిన్ రెండుకంపెనీలతో ఆజాద్ కాశ్మీర్‌లోకి పారిపోయాడు.

ప్రస్తుతము శ్రీనగరములోని పరిస్థితి ప్రశాంతముగానే ఉంది.

.....

సాయుధ పోలీసులచే దొంగతనం?

రాజకోట, ఆగస్టు 25

సాయుధులై దొంగతనాలకు పాల్పడినట్లు ఆరోపించబడిన పోలీస్ కానిస్టేబుల్స్‌ను నాల్గుదినాల పోలీసు కస్టడీలోఉంచుతూఫస్టక్లాస్ మేజిస్ట్రేట్ నేడిక్కడ ఉత్తర్వు చేశారు. ఆగస్టు 18నాటిరాత్రి ఈ పోలీసులు సాయుధులై ఒకఇంటిమీదపడి రు 180నగదు, ఒక టేబుల్ గడియారము, బంగారు ఉంగరం దోచుకువెళ్ళారట. వీరంతా జాదరులని కూడా ఆరోపించబడింది.

పాక్ పన్నాగాలన్నీ ముందుగానే తెలుసు

మన గూఢచారి దళం భాగానే పనిచేసిందని శ్రీ నందా: అన్నీ తెలిసినా 5 వేల మంది ఎలా దొంగచాటుగా వచ్చారని శ్రీరంగాసవాల్

న్యూఢిల్లీ, ఆగస్టు 25

కాశ్మీర్‌లోకి దొంగచాటుగా పాకిస్తానీ దాడిదారులు ప్రవేశించే పన్నాగాలు జరుగుతున్నట్లు ముందుగా మన గూఢచారి దళాలు ప్రభుత్వానికి తెలుపలేదనే ఆరోపణ సరికాదనీ తమ కన్నీ విషయాలూ ముందుగానే తెలుసునని నేడు లోకసభలో శ్రీ నందా చెప్పారు డా॥ జి.జి. స్వెల్ తదితరులు చేసిన ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ నందా యుద్ధ విరమణ రేఖ కావల ఏమేమి జరుగుతున్నదీ ఎప్పటికప్పుడు తనదినం భారత ప్రభుత్వానికి వర్తమానం అందుతూనే ఉన్నదని తెలిపారు.

పాకిస్తాన్‌లో ఏ మే మి ఏర్పాట్లు జరుగుతున్నదీ, ఎంత మందికి ఏయే తరహా ఆయుధాలతో శిక్షణఇస్తున్నదీ, పాకిస్తానీ ప్రయత్నాలు ఏ స్థాయిలో సాగుతున్నదీ అన్నీ మన ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలుస్తూనే ఉన్నాయని శ్రీ నందా వివరించారు.

ఇన్ని తెలిసినప్పటికీ కూడా 5 వేల మంది పాకిస్తానీలు దొంగచాటుగా నిర్నిరోధంగా కాశ్మీర్‌లో ఎలా ప్రవేశించ గలిగారని ప్రొ॥ ఎన్.జి. రంగా సవాలుచేశారు. ఎలాప్రవేశించగలిగిందీ వివిధ పక్షాల నాయకుల సమావేశంలో తాను విస్పష్టపరిచి ఉన్నానని అదేవిధముగా జరిగిన దాడుల్ని ఎదుర్కోడానికి అన్ని జాగ్రత్తలూ తైకొన్నామనీ శ్రీ నందా అన్నారు. సివిల్ గూఢచారి దళాలకు, సైనిక గూఢచారి దళాలకూ మధ్య మంచి సహకార సహయోగాలున్నాయని కూడా ఆయన స్పష్టపరిచారు.

పాకిస్తానీ దాడుదారులు కాశ్మీరులో ప్రవేశించడానికి ముందు సరిహద్దుల వెంబడి పాకిస్తాన్ గూఢచారులు నిలిచి వారికి మార్గదర్శకత్వం వహించారన్న మాట నిజమేనా అని శ్రీ ప్రకాశవీరశాస్త్రి ప్రశ్నించగా ఉపమంత్రి శ్రీ ఎల్.ఎన్. మిశ్రా మన గూఢచారుల సమాచారం దాడిదారుల్ని వెనువెంటనే మన భద్రతా దళాలే ఎదుర్కొన్నాయని అన్నారు. మన గూఢచారి యంత్రాంగంలోనే పాక్ గూఢచారులున్నారనీ కాశ్మీర్‌లో రహస్యసమాచారంపంపిణీచేయడానికి ఒకవిదేశీసంస్థ ఆడపిల్లల్ని కూడా వినియోగించిందనీ ఈ సమాచారం నిజమేనా అన్న ప్రశ్నలకు ఆయన కాదని జవాబిచ్చారు.

అస్సాం మున్నగు మిగతా సరిహద్దులలో కాశ్మీర్‌లో జరిగినట్లే జరుగకుండా అన్ని రకాల జాగ్రత్తలూ తైకొనబడినట్లు కూడా మరో ప్రశ్నకు శ్రీ మిశ్రా జవాబిచ్చారు. అస్సామ్, పశ్చిమ బెంగాల్, బిహార్లలో పాకిస్తానీ గూఢచారులు, చైనా గూఢచారులు ముమ్మరంగా ఉన్నారటనిజమా అన్న ప్రశ్న కాయన బిహార్ సంఘటనలలో చాలా వర్గాలకు జోక్యంఉందన్నారు. భూటాన్‌లోకి భారీ యెత్తున చైనా గూఢచారులు ప్రవేశిస్తున్నారట కదా అని ప్రశ్నించగా మన జాగ్రత్తలో మనం ఉన్నాం అని శ్రీ మిశ్రా సమాధానం చెప్పారు.

హైదరాబాద్‌లో గూఢచారులు చాల మంది పాకిస్తాన్‌తో సన్నిహితముగా ఉంటున్నారన్న వార్తను గురించి శ్రీ పి. వెంకట సుబ్బయ్య ప్రశ్నించగా హైదరాబాద్ నుండి వర్తమానాన్ని ప్రభుత్వం తెప్పిస్తున్నదని శ్రీ మిశ్రా అన్నారు.

అంతకుముందు లోకసభలో ఒక ప్రకటనచేస్తూ శ్రీ మిశ్రా ఇటీవలగా సరిహద్దు ప్రాంతాలలో చైనా పాకిస్తానీ గూఢచారుల ఉనికిఎక్కువైందని చెప్పారు. అమానవీయులందర్నీ నిర్బంధించినట్లాయన అన్నారు. అస్సాములో 85మందిని నిర్బంధించామనీ వారిలో 17గురు పాకిస్తానీలనీ, పంజాబులో అరెస్టయిన 85మందిలో 18మంది పాకిస్తానీలున్నారనీ అలాగే పశ్చిమబెంగాల్‌లో 42మంది నిర్బంధములో ఉన్నారనీ (24గురు పాకిస్తానీలు) శ్రీ మిశ్రా వివరించారు.

సోవియటు ప్రధాని నుండి శ్రీ శాస్త్రికి లేఖ

న్యూఢిల్లీ, ఆగస్టు 25

కాశ్మీర్ పరిస్థితిపై సోవియట్ ప్రధానికోసిగిన్ ప్రధాని శ్రీ శాస్త్రికి ఒకలేఖ వ్రాశారని తెలుస్తున్నది. వస్తుతం కాశ్మీర్‌లో జరుగుతున్న సంఘటనలు ఇండియా-పాకిస్థానుల మధ్య పెద్ద ఘర్షణగా పరిణమించకుండా చూచుకొనుమని సలహా ఇచ్చినటులు అభిజ్ఞవర్గాలు భావిస్తున్నాయి.

బియత్నాం పోరాట పరిధి నుండి ప్రపంచదృష్టిని మళ్ళించడానికి కొన్నిశక్తులు ఇండియా-పాకిస్థానుల మధ్య ఈ ఉద్రిక్తతలను సృష్టించాయనిసోవియట్ ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది.

నేడే ఉదయం 11-15 గం॥ బ్రహ్మాండమైన విడుదల

నేటి ప్రపంచ సమస్యలకు దివ్యసందేశాన్నిచ్చే మహోజ్వల ఇతిహాస గాథ....

అనన్య సామాన్యమైన నత్రప్రవర్తనకు చిహ్నమైన శకమును ఆహ్లాదకరంగా చిత్రించిన నేటి చిత్రం శాంతి, న్యాయం, ధర్మంకొరకు సంగ్రామాన్ని జరిపిన పంచపాండవుల గాథ.

ఎ. జి. ఫిలిమ్స్: మహోజ్వల పౌరాణికం

మహాభారత్

(ఈస్టుమన్ కలర్)

నా: ప్రదీప్‌కుమార్, పద్మిని, దారాసింగ్, అభిభట్టాచార్య, మన్‌హర్ దేశాయ్, తివారి, సప్రు, అరవింద్, రాజ్‌ప్రకాష్, జీవన్, రాజ్‌కుమార్, మారుతి, టైగర్ జోగేందర్ సింగ్, జానీవిస్కి, అనూప్‌కుమార్.

★

నిర్మాత: ఎ. ఎ. నడియద్‌వాల

దర్శకత్వం: బాబూభాయ్‌మిస్త్రీ

సంగీతం: చిత్రగుప్త

పాటలు: భరత్‌వ్యాస్

★

అశోక్ - హైదరాబాద్ **అలంకార్** - సికింద్రాబాద్

ప్రతిరోజూ 4 ఆటలు: ఉ॥ 11-15, 2-45, 6-15, 9-30

నిరాశచెందకముందుగా మీ సీట్లు రిజర్వు చేసుకోండి

మరియు **రీగల్** - కరంగాబాద్ - విజయరథి

నిజంగా దేనికోసం చూడవలసి యున్నది...



వజీరు సుల్తాను వారి అత్యుత్తమ సిగరెట్ నిర్మాణగుర్తు కోసం

ఈ గుర్తు ది వజీరు సుల్తాను టుబాకో కంపెనీ లిమిటెడ్‌కు చెందినది. హైదరాబాద్ లోని పెద్ద, ఆధునిక సిగరెట్ ఫ్యాక్టరీలో వారు, చార్‌మినార్‌ను తయారు చేస్తున్నారు. మార్పులేని సువాసన, అద్వితీయమైన రుచిగల సిగరెట్. ప్రపంచములో సిగరెట్ తయారుచేయు వారిలో అగ్రస్థానం వహించిన వారు గనుకనే యిన్ని సిగరెట్లను ప్రజావసరాలను తీర్చుటకు యీ గుర్తుగల కంపెనీవారు చేయగల్గుతున్నారు. ఈ ఫ్యాక్టరీ ఆగ్నేయాసియాకంతకీ పెద్దది, అతి నవీనమైనది.

అతి నాణ్యమైన పొగాకును చక్కగా మిశ్రమం చేయుటకు రోటరి మిక్చర్లు, అతి వేగంగా కత్తిరించుటకు కటింగు మెషీనులు, పొగాకును పడును పడుచుటకు స్పిన్నింగు మెషీనులు. అతి నున్నితమైన పనులుచేయుటకు నవీనమైన సిగరెట్ యంత్రాలు—నిముషమునకు యిరువైవేలకు పైగా సిగరెట్లు—సంవత్సరములో ప్రతి నెలా సుమారు కొంటైకోట్ల సిగరెట్లను తయారుచేయుచున్నవి. అమృతంలో చార్‌మినార్ ప్రపంచములో అగ్రస్థానము వహించిన సిగరెట్లలో ఒకటిగాను, ఇండియాలో బహుజనాదరణ పొందినదిగాను వున్నదంటే వాటికి కారణం అతి వేగంగా, సమర్థతతో పనిచేసే ఆధునిక యంత్రాలు. అందుకే నిజంగా చూడవలసింది.

అసమానమైనది చార్‌మినార్—ఇండియాలో ఘనమైన సిగరెట్.

ది వజీరు సుల్తాను టుబాకో కంపెనీ లిమిటెడ్

భారత దేశమందు ఘనత వహించిన సిగరెట్ నిర్మాతలు.

CJS/VS-6R TEL

హైద్రాబాద్, వరంగల్ పిలుపు

మీ బాధల నివారణ కొరకు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ని

సంప్రదించండి:

గుండెజబ్బు, నరముల బలహీనత, అజీర్ణ వ్యాధులు, వెన్నుపు నెడిపోవుట, లోదవాళ్లు, లంకోదర్యా, ఉబ్బసము, హిస్టీరియా, అతి మూత్ర వ్యాధి, మొలలు మొదలగు దీర్ఘ వ్యాధుల నిర్మూలనకు.

హైదరాబాదు నందు సెప్టెంబర్ 1 వ తేది సా॥ 4-00 నుండి 7-30 గం. వరకు. సెప్టెంబర్ 2 వ తేది: ఉ॥ 7-30 నుండి 1-00 గం॥ సా॥ 4-00 నుండి 7-30 వరకు లాడ్‌మహల్ హోటల్, కింగ్‌కోఠిరోడ్ (ఫోన్: 85591)

వరంగల్ సెప్టెంబర్ 3 వ తేది: ఉ॥ 7-30 నుండి సా॥ 4-00గం॥ వరకు హోటల్ నట్‌రాజ్ లాడ్జింగ్, లాడ్జింగ్, కాశీస్తా స్టేషన్‌రోడ్. (ఫోన్: 242)

పై సమయముల గమనించి వారి సలహా పొందండి.

నిర్లక్ష్యాలం తప్పకుండుటకు వీరు. విమానములో ప్రయాణం చేయుదురు.

KALPA PHARMACY
Navratna Chowk,
JULLUNDUR CITY,
(East Punjab)

అణుబాంబు తయారుచేసే ప్రసక్తిలేదు

రాజ్యసభలో ప్రధాని శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 25

ప్రస్తుతం భారతదేశములో అణ్వాయుధాలను ఉత్పత్తిచేసే ప్రసక్తిలేదని నిన్న రాజ్యసభలో ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దూర్ శాస్త్రి ప్రకటించారు.

శ్రీ సి. డి. పాండే ప్రశ్నిస్తూ రాజస్థాన్‌లో కెనడా సహకారముతో నెలకొల్పదలచుకున్న అణు రియాక్టర్‌లో ఉత్పత్తిఅయ్యే ప్లుటోనియమును అణు బాంబుకోసం ఉపయోగించుకొనే అవకాశంలేదా అని అడిగారు.

ప్రధాన మంత్రి సమాధానమిస్తూ ప్రస్తుతం ఆటంబాంబు తయారుచేసే ప్రసక్తి లేదని పై ప్రశ్నను మరొక రకంగా ఉపయోగించే విధానముపై కెనడాతో సంప్రదింపులు జరుగుతున్నాయని వెల్లడించారు.

కామన్‌వెల్త్ సైనికాధికారుల సమావేశం

డాక్టరు భగవంతం పాల్గొంటారు

లండన్, ఆగస్టు 25

క్వీన్ బెల్, రాయల్ ఎయిర్ ఫోర్స్ సైనికాధికారుల శిక్షణ కళాశాలలో సెప్టెంబరు 7నుండి 10వరకూ జరిగే కామన్‌వెల్త్ సైనికాధికారుల సమావేశంలో ఢిల్లీ నేషనల్ డిఫెన్స్ కాలేజి కమాండెంట్ వైస్ అడ్మిరల్ ఎ. కె. ఛటర్జీ వైమానిక దళాధిపతి ఎయిర్ మార్షల్ అర్జున్‌సింగ్ వెళ్లింగ్టన్, దేశరక్షణ ఉద్యోగుల కళాశాల కమాండెంట్ మేజర్ జనరల్ హార్ ప్రసాద్, కేశరక్షణశాఖ సలహాదారు డాక్టరు ఎస్. భగవంతం పాల్గొంటారు. కామన్‌వెల్త్ దేశాలనుండి 200మంది సీనియర్ సైనికాధికారులు సమావేశానికి వస్తారు.

.....

సోవియటు నిపుణుల బృందం

త్వరలో భారతదేశానికి రాక

న్యూఢిల్లీ, ఆగస్టు 25

నాల్గో ప్రణాళికలో ఇవ్వదగిన రసాయన సాంకేతిక సహాయాన్ని నిర్ధారించే విషయమై సాంకేతిక సమాలోచనలు జరిపేందుకు సోవియట్ నిపుణుల బృందం వచ్చేమాసాల్లో భారతదేశానికి రానున్నట్లు నేడు రాజ్యసభలో ప్లానింగ్ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ తెలిపారు. ప్లానింగ్ కమీషన్ ఉపాధ్యక్షులు శ్రీ అశోక్ మెహతా తన రష్యాపర్యటన సందర్భముగా భారత దేశ ప్రణాళికావసరాలు తెలియజేశారని కూడా ఆయన చెప్పారు.

అనిజాపూర్‌లో దొంగసారా పట్టుబడి

హైదరాబాదు, ఆగస్టు 25

ఎస్సైజు అధికారుల బృందము అనిజాపూర్‌లో దాడులు జరిపి 80 ఇండ్లు సోదాచేశారు. ఈ దాడుల్లో 10వేల గ్యాలన్ల బెల్లపుఊట, 750 మీటర్ల దొంగసారా పట్టుబడింది.

ఆంధ్ర విశ్వావసు సం॥
శ్రావణ కృష్ణ ౬ మం॥ వా॥ రా॥ 12-20
ఆశ్లేష ఉ॥ 8-37 ఉపరిమఖ తె॥ 5-45
రాత్ర 1-11 మొ॥ 8.36 వరకు
(పోలాల)
[శాలివాహనశకము: 4.6-1887]
26 8-1966 గురువారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

26 ఆగస్టు 1966 గురువారం

ప్రతిపక్షాల అవిశ్వాస తీర్మానము

—o—

మొన్న లోకసభలో ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానము మీద చర్చ ప్రారంభమైనది. శ్రీ లాల్ బహద్దూర్ శాస్త్రి ప్రధాన మంత్రి పదవిని స్వీకరించిన తరువాత యింతకు ముందు రెండు సార్లు ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానమును ప్రవేశపెట్టినవి; యింతకుముందు ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన యీ రెండు అవిశ్వాస తీర్మానాలవలన జరిగినదేమిటో అందరికిని తెలిసినదే. తిరిగి కేంద్ర ప్రభుత్వము మీద పార్లమెంటులోని ప్రతిపక్షాలు మరొక అవిశ్వాస తీర్మానమును ప్రవేశపెట్టినవి; శ్రీ లాల్ బహద్దూర్ శాస్త్రి ప్రధాన మంత్రి పదవిని స్వీకరించిన తరువాత, పదిహేను మాసాల కాలములో, యిది మూడవ అవిశ్వాస తీర్మానము. ప్రజాస్వామిక పార్లమెంటరీ వ్యవస్థలో ప్రతిపక్షాలకున్న హక్కులను, గౌరవాలను యెవరు కాదనడము లేదు; ప్రభుత్వము మీద విశ్వాసము సన్నగిల్లినచో ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానమును ప్రవేశపెట్టవచ్చును. అయితే యీ హక్కును వినియోగించుకొనడములో ప్రతిపక్షాలు బాధ్యతాయుతముగాను, సహేతుకముగాను వ్యవహరించవలసి యుండును. అంతేగాని ప్రభుత్వము మీద దుమ్మెత్తిపోసి కొంత వేడిని, ఉద్రిక్తతను సృష్టించడానికి, తమకు ప్రచారాన్ని కల్పించుకొనడానికి మాత్రమే ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాలను ఉద్దేశించినచో పార్లమెంటరీ హక్కుల ప్రయోజనము దెబ్బతినగలదు.

పార్లమెంటు సమావేశము అనగానే పార్లమెంటు వీధిలో రోజు కొక బలప్రదర్శనము. ఊరేగింపు, నిరాహారదీక్ష, అవిశ్వాస తీర్మానము మన దృష్టికి వచ్చుచున్నవి; అంటే పార్లమెంటు వీధిలో ప్రదర్శనలు, ఊరేగింపులు, అవిశ్వాస తీర్మానాలు అంత సర్వసాధారణమై పోయిన వన్న మాట. స్వతంత్రపార్టీ, కమ్యూనిస్టు పార్టీ, సంయుక్త సోషలిస్టు పార్టీ, ప్రజాసోషలిస్టు పార్టీ, జనసంఘం, ఆచార్య కృపలానీ వంటి చెదురు మొదురు స్వతంత్ర సభ్యులు మొదలయిన వారందరు కలిసి శ్రీ లాల్ బహద్దూర్ శాస్త్రి నాయకత్వము వహించుచున్న కేంద్ర ప్రభుత్వము మీద మూడవ అవిశ్వాస తీర్మానమును ప్రవేశపెట్టినారు. కనీసము కేంద్ర ప్రభుత్వము మీద రాళ్ళు విసరడానికైనప్పటికి స్వతంత్రపార్టీ, సోషలిస్టుపార్టీలు, జనసంఘం, కమ్యూనిస్టుపార్టీలు చేతులు కలిపినందుకు సంతోషించవలసినదే! అయితే యీ ప్రతిపక్షాలలో యేవొక దానికి మరొక దానితో యేకీభావము లేదు; యే విషయములో గూడా మన ప్రతిపక్షాలు కలిసి పనిచేయలేక పోవుచున్న ప్రతిపక్షాలలోని యీ అనైక్యత, అభిప్రాయ భేదాలు ప్రస్తుతము అవిశ్వాస తీర్మానము మీద జరుగుచున్న చర్చలో గూడా స్పష్టముగా ప్రతిబింబిస్తున్నవి.

ప్రధాన రాజకీయ విధానాన్ని, ప్రణాళికలను స్వతంత్ర పార్టీ వ్యతిరేకించుచున్నది; కమ్యూనిస్టులు, సోషలిస్టులు బలపరచుచున్నారు. కచ్ ఒప్పందము విషయములో గూడా ప్రతిపక్షాలలో సమైక్యత లేదు. కమ్యూనిస్టులు తీవ్రముగా వ్యతిరేకించుచున్న భారత రక్షణ నిబంధనలను మిగతా ప్రతిపక్షాలు గట్టిగా వ్యతిరేకించడము లేదు. భారతదేశము కమ్యూనిస్టు కూటమిలో చేరిపోవడము సర్వరోగ నివారిణి కాగలదని కామరేడులు కంఠశోషగా చెప్పుచున్నారు; కాదు అమెరికాతో చేరిపోయినచో భారతదేశానికి యెటువంటి భారమూ ఉండదని స్వతంత్ర పార్టీ అభిప్రాయాలు గలవారు వాదించుచున్నారు. మొత్తానికి ప్రతిపక్షాలు యేకకంఠముగా చెప్పగలిగినది, నిర్మాణాత్మకమైనది యేమీ లేదు. ఈ రోజు మన దేశము యెదుర్కొనుచున్న యేవొక సమస్యకు గూడా మన ప్రతిపక్షాలు సవ్యమైన, ఆచరణాత్మకమైన పరిష్కార మార్గాన్ని సూచించడము లేదు. ప్రతిపక్షాలు యెంత కోలాహలము సృష్టించినప్పటికిని, యెన్ని అవిశ్వాస తీర్మానాలను ప్రతిపాదించినప్పటికిని దేశపు బాధ్యతలను, పరిపాలనను స్వీకరించుటకు, సమర్థవంతముగా, ధైర్యముగా నిర్వహించగలిగిన సంస్థ కాంగ్రెసు ఒక్కటే; క్లిష్టమైన సమస్యలన్నిటిని కాంగ్రెసు ప్రశంసనీయముగా యెదుర్కొనుచున్నది; యిప్పుడున్న సమస్యలన్నిటిని కాంగ్రెసు పరిష్కరించగలదనుటలో యెంత మాత్రము సందేహము లేదు. ప్రజలకు కాంగ్రెసులో అచంచలమైన విశ్వాసము గలదను విషయము జగమెరిగినది.

జాతీయాదాయం హెచ్చుదల

1964-65లో 7.8 శాతం

న్యూఢిల్లీ, ఆగస్టు 25

జాతీయాదాయం 1963-64లో 4.5శాతం హెచ్చుదల చూపగా 1964-65లో 7.8శాతం హెచ్చుదల కనిపిస్తున్నది.

కేంద్ర అర్థగణాంకశాఖ తయారుచేసిన తాత్కాలిక అంచనాల్నిబట్టి ఈవివరాలు తెలిశాయి.

1960-61లో 7.8 శాతం జాతీయాదాయము హెచ్చుదల తొక్కుకు వచ్చివుంది. మళ్ళీ గత సంవత్సరము ఆతొక్క లభించింది. ఇందులో 3.7 శాతం ఆదాయం హెచ్చుదల వ్యవసాయ రంగం ద్వారానే సాధ్యమైంది.

హిందీలో డా॥ లోహియా వాదన

న్యూఢిల్లీ, ఆగస్టు 25

భారత రక్షణ నిబంధనల కింద తన నిర్బంధాన్ని ఛాలెంజిచేస్తూ డా॥ రామ్ మనోహర్ లోహియా సుప్రీంకోర్టులో నిన్న తన వాదనను హిందీలో ప్రారంభించారు. అందుకాయన ముందుగా అనుమతి కైకొన్నారు. కాని న్యాయమూర్తి మీకు వీలయితే ఇంగ్లీషులో మాట్లాడితే సులువుగా ఉంటుంది అని సూచించిన మీదట సిద్ధాంత రీత్యా తాను అందుకు ఇష్టపడకపోయినా కాసేపటికి ఇష్టపడక తప్పక న్యాయమూర్తి ఆదేశం పాటించి తన సిద్ధాంతాన్ని వదులుకుంటున్నట్లు డా॥ లోహియా పేర్కొని ఇంగ్లీషులో తన వాదన వినిపించారు.

రాష్ట్ర అర్థగణాంకశాఖ కార్యాలయములో శాలూగా స్టాటిస్టిక్స్ అసిస్టెంట్ల సమావేశం 20వ తేదీన జరిగినప్పుడు రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి డా॥ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య ప్రసంగించారు

కాశ్మీరు కల్లోలం బాధ్యత పాకిస్తాన్‌దే

ప్రపంచ పత్రికల విస్పష్టాభిప్రాయము

న్యూఢిల్లీ, ఆగస్టు 25

యుద్ధవిరమణ రేఖ అవతల వైపు నుంచి, జమ్మూకాశ్మీర్‌లోకి చొచ్చుకు వచ్చి ప్రస్తుతము కొనసాగిస్తున్న సాయుధ సంఘర్షణలో పాకిస్తాన్‌కు ప్రత్యక్ష పాత్ర, దాడులు జరుపుతున్న విద్రోహులకు పాకిస్తాన్ సలహా, మద్దతు వున్నాయని ప్రపంచపత్రికలు విమర్శించాయి.

ఆస్ట్రేలియా పత్రికలు

డిపెండెంటు ఆస్ట్రేలియన్ టెలిగ్రాఫ్ పత్రిక రాజకీయ వ్యాఖ్యాత ఎమెరీ బేర్స్ ఆ పత్రికలో యిలా వ్రాశాడు: "దీర్ఘకాలంగా రాజుకున్న కాశ్మీరు సమస్య తాలూకూ ప్రాథమికహక్కులు తప్పిదాల మాట ఎలాఉన్నా, యిప్పుడు అక్కడ కొనసాగుతున్న సాయుధ సంఘర్షణ అంతర్విప్లవం మాత్రమే నని పాకిస్తాన్ చెప్పడాన్నిబట్టి అక్కడ చిన్నయుద్ధం సాగుతున్నదని యింకుమి చుగా ధృవపరుస్తున్నది."

మరొక ఆస్ట్రేలియన్ పత్రిక "సన్ హెరాల్డ్" యిలా వ్రాసింది: "కాశ్మీర్‌లో యిప్పుడు పాక్ విద్రోహులు సాగిస్తున్న దురాగతాలకు తమకేమీ బాధ్యతలేదని పాకిస్తాన్ చెప్పజాలదు. ఆ ప్రాంతంలో శాంతిని పరిరక్షించాలని పాకిస్తాన్ అనుకుంటే వారిని అదుపులో పెట్టాలి."

ఫ్రెంచి పత్రిక

ఫ్రాన్సులోని 'లిమాండ్' పత్రిక యిలా వ్రాసింది: "పాక్ విద్రోహులు కాశ్మీర్ లోయల్లో కల్లోలాన్ని ప్రజ్వలింపజేసి, తిరుగుబాటు తీసుకురాజాలని ఈ దురాగతాలు కొనసాగిస్తున్నారనుకోవాలి."

'లిమాండ్' పత్రిక ఢిల్లీ విలేఖరి జీన్ రెట్టు వంపిన యీ క్రింది వార్తలను కూడ ఆ పత్రిక మరో సంచికలో ప్రచురించింది: "పాక్ విద్రోహక చర్యలు యింకా విస్తరిస్తే, భారతదేశం పాకిస్తాన్ ప్రాంతంలోకి చొచ్చుకొచ్చి గుణపాఠం చెప్పాలని అభిప్రాయపడడంలో లేశంబు సమైనా ఉంచారాదు. అఫీషియల్ ఉపదేశం తర్వాత, కాశ్మీరులో యీ సంఘటనలు జరగడము భారత సైన్య సహనశక్తికి నిజముగా అగ్నిపరీక్ష. కాశ్మీరుకు సంబంధించి లక్షల్లో వాస్తవిక సంఖ్య ఎక్కువయినా, సరిహద్దులో పాకిస్తాన్ కనీసము పదివేలమంది గెరిల్లాలను సిద్ధముగా వుంచినదని పాకిస్తాన్ అధికార సూచనను బట్టి తెలుస్తున్నది.

నేపాలీ పత్రిక

నేపాలీ భాషా పత్రిక "దైనిక్ నేపాల్" పాకిస్తాను యుద్ధ కాముకతను గురించి ప్రస్తావిస్తూ యిలా వ్రాసింది: ఒకవైపున కశ్మీరు సంఘటనలు నవ్వాలు జరుగుతూ వుంటే, కాశ్మీరులోకి అక్రమ ప్రవేశకులను పంపుతోంది. పాకిస్తాను తన సైనికులను మారువేషాలతో కాశ్మీరులో భారత ప్రాంతానికి పంపుతోంది. వారు డబ్బు కొల్లగొట్టడం మొదలైన విద్రోహ చర్యలకు దిగుతున్నారు. కాశ్మీరులో అల్లర్లు అంతరించి శాంతి నెలకొనడం వల్ల కల్పాయనీ, పాకిస్తానుకు అందులో పాలు లేదనీ పాకిస్తాను విదేశాంగ మంత్రి చేసిన ప్రకటనను ఎవరూ నమ్మరు. అందువల్ల ఆత్మరక్షణకు భారత దేశం ఆదుకోవడానికి తిప్పికొడితే, భారత దేశానికి సర్వ ప్రపంచ దేశాల సానుభూతి లభిస్తుంది.

కాశ్మీరు సరిహద్దు ప్రాంతంలో జరుగుతున్న గెరిల్లా యుద్ధంలో పాకిస్తానుకు చెయ్యి వుందనే అనుమానానికి పాకిస్తాను గురి అయిందని నేపాలీ పత్రిక సంపాదకీయంలో వ్రాసింది. పరిష్కారాన్ని దుష్కరం చేసే పద్ధతులను పాకిస్తాను అనుసరిస్తోందని కూడా ఆ పత్రిక వ్రాసింది.

క్రిస్టియను మానిటర్‌లో

కాశ్మీరులో వర్ధిల్లుతూ వచ్చిన క్రిస్టియన్ సైన్సు మానిటరు పత్రిక ఢిల్లీ విలేఖరి కాశ్మీరును గురించి యిలా వ్రాశారు, కాశ్మీరు పాకిస్తానులో కలవాలని ఎవరూ కోరడంలేదు కాశ్మీరు ప్రభుత్వానికి భారతఅధికారులకూ స్థానిక ప్రజలు యిస్తూన్న మద్దతూ అందజేస్తూన్న సహకారమూ పాకిస్తానుకు చెందిన ఆక్రమణ ప్రవేశకులను పట్టుకోవడంలో ఎంతో ఉపయోగపడతాయి. దీనిని బట్టి పై విషయం మరింత ధృవపడుతోంది.

సుశిక్షితులైన, దీక్షాకంకణులైన సిబ్బందిని పంపడం ద్వారా విప్లవాన్ని తీసుకు రావాలని పాకిస్తాను తలపెట్టిందని స్థానిక ప్రజల మద్దతు పాకిస్తానీ ఆక్రమ ప్రవేశకులకు లభిస్తుందని పాకిస్తాను ఆశించిందనీ కాని ఆదేమీ జరగకపోవడంవల్ల ఆ ఎత్తు విఫలమయిందనీ యి.పి.విలేఖరి జలు లోన్స అన్నారు.

.....

గాంధేయ సంస్థయగు ఖాదీ సమితిలో కూడా అన్యాయాలు

మాజీ మేయర్ల వివరణ

హైదరాబాద్, ఆగస్టు 25

హైదరాబాద్ ఖాదీ సమితి ఎస్సెస్సెల్సీ యూనియన్ వారికి, వారియజమానులకు గల వివాదమును పరిష్కరించుట శ్రీ జైప్రకాశ్ నారాయణ్ శ్రీ ధీరేన్ మజుందార్, ఆచార్య కృపాలినీలకు వదలమని సూచించినట్లు మాజీ హైదరాబాద్ మేయర్లు శ్రీయుతులు రామమూర్తి నాయుడు, కె. కె. ముదిరాజ్‌లు నిన్న విలేఖరులకు తెలిపారు.

యూనియన్ కోర్కెలను గూర్చి మాట్లాడుతూ మాజీ మేయర్లు సమితి సిబ్బంది వేతనములు చాలా హీనముగా ఉన్నవని, గుమాస్తాగాను, అమ్మకందారుగాను పూర్తి దినము పనిచేయు 10 సంవత్సరములు సర్వీసుగల వొక స్త్రీ గుమాస్తాకు నెలకు 84 రూపాయలు మాత్రము ఇచ్చుచున్నారని, ప్యూను పని ఊడ్చు పని కలిసి చేయువారికి నెలకు 20 రూపాయలు ఇచ్చుచున్నారని, మెటిపు లేకుండ ప్యూనైన వొక గుమాస్తాకు 77 రూపాయలు మాత్రం ఇస్తున్నారని కాని కార్యదర్శిగా పని చేయు వారి సభ్యుడికి నెలకు ఇతర అలౌన్సులు కాక 600 రూపాయలిస్తున్నారని వెల్లడి చేశారు.

వారికోర్కెలు పూర్తి పరిష్కారం కొంతకాలమగును కాన వెంటనే వారి వేతనములలో తలకు 20 రూపాయలు యెక్కువచేయవలెనని మాజీ మేయర్లు కోరారు.

ఖాదీ సంస్థ గాంధీ సంస్థ కాన అధమము దీనిలోనైనను అవినీతి ఉండరాదన్నారు.

సమితిలో స్వామీ రామానంద తీర్థ అధ్యక్షుడు. కాసనసభ్య డిప్యూటి స్పీకర్ శ్రీ వాసుదేవ నాయక్, శ్రీ దామోదర్ వంగెకర్ సభ్యులు కార్యదర్శులు, శ్రీయుతులు అన్నాసాహెబ్ సహస్రబుద్ధే, జనార్దన్ దేశాయ్, వి. రామకృష్ణరావు (వార్డు మెంబరు) శ్రీ. వైద్య నాథన్, వి. బి. రాజు న్యాయ శాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సభ్యులు.

నాల్గవ ప్రణాళికలో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం

న్యూఢిల్లీ, ఆగస్టు 25

ఆహార ధాన్యాల దిగుమతులపై ఆధారపడకుండా దేశాన్ని సాయము సమృద్ధం చేసేందుకై నాలుగవ ప్రణాళికలో వ్యవసాయానికి అధికప్రాధాన్యం ఇవ్వబడుతుందని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు లోకసభలో అవిశ్వాసతీర్మానంపై జరిగిన చర్చలో పాల్గొంటూ తెలిపారు.

ఈ తరహా వర్గాలు ఆలస్యముగా ప్రారంభం కావడం, మార్కెట్‌లోకి ధాన్యాలు ఆలస్యంగా అందడమువల్ల ఆహార ధాన్యాల ధరలు పెరిగి ఉండవచ్చని ఇప్పుడు వర్షాలు అందుకున్నాయని ఇక పరిస్థితి అభివృద్ధి చెందగలదని శ్రీ సుబ్రహ్మణ్యం ఆశించారు. రైతులు తమవద్దగల ధాన్యపు నిల్వలు వెలికి తీయగలరన్నారు.

గడచిన ఒక మాసంనుండి పరిస్థితి కొంత నిరాశాజనకంగా ఉండెను. ఇప్పుడు బాగుపడింది అని తెలిపారు వ్యవసాయరంగములో అభివృద్ధి మందకొడిగా ఉన్నదని ప్రతిపక్షాలు చేసిన విమర్శను ప్రస్తావిస్తూ గతపదేళ్ళనుండి ఆహార రంగంలో అభివృద్ధి అంత గొప్పదిగా కనబడకపోవడం లేదని సంతృప్తికరంగానే ఉన్నదని అన్నారు. గత సంవత్సరం 88.5 మిలియన్ టన్నుల ధాన్యం పండినదన్నారు.

.....

యెమెన్‌లో అంతర్యుద్ధ విరమణకు ఒప్పందము

మూడు దళాలుగా అమలు జరిగే ఈ ఒప్పందముపై నాజర్, ఫైజల్ రాజు సంతకాలు

కైరో, ఆగస్టు 25

యెమెన్‌లో గత మూడు సంవత్సరాలుగా జరుగుతున్న అంతర్యుద్ధాన్ని ఆపుటకు సిద్ధపడుతూ, సౌదీఅరేబియా రాజు ఫయిజల్, అధ్యక్షుడు నాజర్ ఒప్పందం మీదనున్న సంతకాలు చేశారు.

మక్కా, కైరో రేడియోలు యీ వార్తను ప్రసారం చేశాయి; కాని, ఒప్పందపు వివరాలను మాత్రం వెల్లడించలేదు.

ఈ ఒప్పందం మూడు అంచెలుగా అమలు జరుగుతుందని అభిజ్ఞవర్గాల వారు తెలుపుతున్నారు. రాచరిక పక్షవాదులు, రిపబ్లికన్‌ల మధ్య, సౌదీ అరేబియా, ఈజిప్టు ప్రతినిధులున్న శాంతి కమిటీ ఆధ్వర్యాన శాంతిచిరమణ జరుగుతుంది. కాబట్టి ప్రభుత్వం కూడా ఏర్పడుతుంది. ఇదితొలి దశ.

తర్వాత పదిరోజుల కాలములో, యెమెన్‌లో ఉన్న ఈజిప్టు సేనలు ఉపసంహరించబడతాయి. ఇది రెండవ దశ.

ఎటువంటి ప్రభుత్వం కావాలి అనే విషయంపై యెమెన్‌లో ప్లెబిసైట్ జరుగుతుంది ఇది మూడవ దశ.

....+

పారిశ్రామిక సహకార సంఘముల విద్యావివృద్ధి పథకము

హైదరాబాదు, ఆగస్టు 25

భారత జాతీయ సహకార యూనియన్ వారిచే ఏర్పాటు చేయబడ్డ పారిశ్రామిక సహకార సంఘముల విద్యాభివృద్ధి పథకమునకు బిర్‌లా బాగ్‌లోని పారిశ్రామిక సంఘముల సంస్థ ఆవరణములో ఈనెల 30వ తేదిన శ్రీ మాధవరావు అన్వారి ప్రారంభోత్సవం జరిపారు ఈసమావేశమునకు కొండా లక్ష్మణ్ అధ్యక్షత వహించారు హిమాయత్‌నగర్‌లోని సహకారశిక్షణ కేంద్ర ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సి. దివేచా స్వాగతం చెప్పారు.

సమావేశానంతరము అధ్యాపకుడు శ్రీ సి. హెచ్. రంగయ్య శిక్షణ తరగతిని ప్రారంభించారు.

బిహార్ రాష్ట్రంలో వరదలు; వేల ఎకరాల పంటపొలాలు మునుగు

దర్భాంగా, ఆగస్టు 25

గతవారం దర్భాంగ జిల్లాలో అధికవర్షాల వల్ల కాగ్మతి కమలా బాలన్ భుటాహి బాలన్‌కో సిఖిరోహి తదితర నలుదుపొంగి 10.18లక్షల ప్రజలకల 1012 గ్రామాల జలమయం అయినాయి. బిహార్‌పూర్ ఘాట్ వద్ద కాగ్మతినది కాలువలో ముగ్గురు పురుషులు ఒక స్త్రీ పడి చనిపోయారు. ఈ కాలువలో ప్రయాణిస్తున్న లోటులో నలుబది మంది ప్రయాణీకులుండిరి. ఇది మునిగిపోయినది. ఈ లోటుమోరో గ్రామము నుండి బిష్ణాపూర్ ఘాట్‌కు వెళ్లుతుండగా ఈ ప్రమాదం జరిగింది. 191862 ఎకరాలలో పంటలు దెబ్బతిన్నాయి. 7758 ఇండ్లు దెబ్బతిన్నాయి.

.....

శ్రీ గోపాలన్‌కు త్రివేండ్రంలో చికిత్స

త్రివేండ్రం, ఆగస్టు 25

నిరాహారదీక్ష పూని ఉన్న అతివాద కమ్యూనిస్టు డిటెన్యూ శ్రీ ఎ. కె. గోపాలన్‌ను చికిత్స నిమిత్తము తిరువాంకూరునుండి ఈ ఉదయము త్రివేండ్రానికి తెచ్చి వైద్యకళాశాల ఆసుపత్రిలో చేర్చారు. శ్రీ గోపాలన్ ఐదు దినాలుగా నిరాహార దీక్షపూని మందులు తీసుకోడానికి నిరాకరిస్తున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి బాగా క్షీణించినట్లు తెలుపబడుతున్నది.

ఈవేళ లోకసభలోకూడా కమ్యూనిస్టు డిటెన్యూల నిరాహారదీక్ష సమస్య ప్రస్తావనకు వచ్చింది. కమ్యూనిస్టు సభ్యులంతా డిటెన్యూల నిర్బంధనను ఆరోగ్యం చెడినవారి విడుదలను డిమాండు చేశారు. శ్రీ హెచ్. వి. కామత్ (సి.ఎస్.పి.) లిటిక్ ప్రభుత్వం కూడా అనారోగ్యంగాఉన్న రాజకీయ ఖైదీలను ఆరోజుల్లో విడుదల చేసిందన్నారు.

కేంద్ర హోంమంత్రి శ్రీ నందా జవాబిస్తూ ప్రభుత్వానికి ప్రతికూల దృష్టి లేదంటూ శ్రీ సుందరయ్య కేసును ఉదాహరించారు. శ్రీ ఎ. కె. గోపాలన్‌కు చికిత్సకై ప్రత్యేక హృద్రోగ నిపుణుని కేటాయించామని ఆయన ప్రాణాలకు చికిత్స నిరాకరిస్తున్నారని శ్రీ నందా తెలిపారు. ఆయన కేవలం మంచినీరు తీసుకుంటున్నారని చెప్పగా ఆయనను ఎందుకు విడుదల చేయరు అని మహ్మద్ ఎలియాస్ ప్రశ్నించారు.

—....

ఆంధ్రప్రదేశ్‌లోని మూడు ప్రాజెక్టులు

కేంద్రం పూర్తిచేయిస్తే ఆహార భారత తీరుతుందని శ్రీ ఏ. సి.

వెల్లూరు, ఆగస్టు 25

నాగార్జునసాగర్, పోచంపాడు, కడప్రధారా ప్రాజెక్టులు పూర్తిచేయడానికి అవసరమైన నిధులు కేంద్ర మూరకద్రవ్యాన్ని విడుదలచేసి తగు మొత్తాన్ని కేంద్రం చేటాయించేట్లయితే రెండేళ్ళలో ఆహార సమస్య తీరుతుందని ఆంధ్రప్రదేశ్ ఆహారశాఖ మంత్రి శ్రీ ఎన్. సుబ్బారెడ్డి విన్న విన్నవించారు.

ఈ మూడు ప్రాజెక్టుల ద్వారా దేశంలోని ఆహారపు కొరత తీర్చబడగలదని ఆయనచెప్పారు.

రెండు లక్షలతో నిర్మాణమైన వెల్లూరు పట్టాభిరామరెడ్డి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల కాయన ప్రారంభోత్సవం జరిపారు.

నింహపురి వాణిజ్యమండలి సమావేశంలోకూడా శ్రీ సుబ్బారెడ్డి ప్రసంగించారు.

.....

శ్రీమతి యాదవేంద్రర్ తనజాతైలవర్ణ చిత్రాల ప్రదర్శన

హైదరాబాదు అగస్టు 25

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రవీంద్ర భారతి ప్రక్కనుండు కళాభవనమందు శ్రీమతి యాదవేంద్రర్ తనజాతైలవర్ణ చిత్ర ప్రదర్శన (పక్షవ్రత్తి కళా కండాల ప్రదర్శనం) నిన్న ప్రారంభోత్సవము జరిపారు.

శ్రీమతి యాదవేంద్రర్ తనజాతి ఈ ప్రదర్శనలో తాను చిత్రించిన 58 చిత్రములను ప్రదర్శిస్తున్నది. వీటిలో 20 చిత్రములు ఆమె ఇటీవల కొత్తగా తీసినవి. ఇటీవలి చిత్రములలో ఒకటైన 'విధుల వెంబడి పాడువాడు' అను చిత్రంలో వెలుతురునీడలు చాలా సున్నితముగా చూపబడి చాలా చక్కగా ఉన్నది. ఇంకాకొన్ని "మాడ్ లిక్ ఫ్లవర్స్" పూల్ వాల్. 'స్టిల్ లైఫ్' అను చిత్రములు చెప్పుకోతగ్గవి. ఇందులో ఒకటి అప్పుడేలమ్ముడుపోయింది

అధిక ఫీజులు వసూలు చేసే విద్యాలయాల రికగ్నిషన్ రద్దు

అవసరమైన చర్యలు తీసికొమ్మని విద్యా శాఖకు ముఖ్య మంత్రి సూచన

హైదరాబాద్, ఆగస్టు 25

శాసన సభ్యులతో ఏర్పరచిన విద్యా విషయాల అనధికార సంప్రదింపుల కమిటీ సమావేశం ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత జరిగింది.

విద్యా శాఖ డైరెక్టొరేట్ విభజన పై విద్యా శాఖ డైరెక్టరు, విద్యా శాఖ కార్యదర్శి, సహాయ కార్యదర్శి తిన్నారి విషయాన్ని ప్రకటించారు.

ప్రభుత్వ ఆజ్ఞలను ఉల్లంఘించి కొన్ని విద్యాలయాల నిర్వాహకులు అధిక ఫీజును పిల్లల వద్ద వసూలు చేస్తున్నారని, ముఖ్యంగా నగరంలో ఇది తీవ్ర సమస్యగా తయారైందని అవసరమైతే, ఆ విద్యాలయాల రికగ్నిషనును రద్దుచేసి, వాటిలోచదివే పిల్లల చిరువుకు తగిన ఏర్పాట్లు చేయాలని, తదనుగుణంగా చర్యలు తీసికొమ్మని విద్యా శాఖాధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

తెలంగాణ ప్రాంతంలో పాలిటెక్నిక్ విద్యాలయాలు లేని ఐదు జిల్లాలలోనూ, వాల్గవ ప్రణాళికలో ఏర్పాటు చేయుటకు తగిన వనరులు కల్పించాలని, సాంకేతిక విద్యా శాఖ డైరెక్టరు మాచిరాజు.

జాతీయం చేయబడిన పాఠ్య గ్రంథాల ప్రచురణ సవ్యయి వ్యవహారం తీవ్ర విమర్శకు గురైంది. ఒక దశలో ముఖ్యమంత్రి కలుగ చేసుకుని. సభలలో పాఠ్య గ్రంథాలను అచ్చువేసి అందించలేకపోతే, ఇక మీదట పాఠ్య గ్రంథాల జాతీయ కరణకు పూనుకోవద్దని అన్నారు.

విద్యా మంత్రికి ఉపాధ్యాయ ప్రతినిధుల వినతి

శాసన మండలి సభ్యులైన శ్రీయుతులు వి. పి. రాఘవాచారి, కూర్మాచార్యులు, రామకృష్ణయ్య లక్ష్మయ్య విజయ రామ రావు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, నూతన విద్యా మంత్రి శ్రీ బలరామరెడ్డిని కలుసుక



హైదరాబాద్-ఎ

శుక్రవారం ఆగస్టు 27

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతము, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 లలిత సంగీతం, 7-20 గాంధీమార్గము, 7-45 నానాసుభాషి 8-00అం-వా, 8-15 హిం-వా, 8-30 కె. శాంత.

11-45 మాధ్యమిక పాఠశాలలకు.

మ: 12-30 కార్మికులకార్యక్రమం 1-00 వనితావాణి, 1-40 చిత్రపథ్ సే, 1-50 తె-వా, 2-00 చిత్రసీమ, 2-10 ఉ-వా, 2-20 అబ్దుల్ అజీజ్ ఖాన్: వీణ.

సా: 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతం, 6-00 పద్యపఠనం, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశము, 6-30 గ్రామీణ రేడియో గోష్ఠి, 7-00 తె-వా, 7-15 విశేషాలు, ధరలు, వాతావరణ 7-30 హైదరాబాదు వి వలె, 8-50 టుడే ఇన్ పార్లమెంటు, 8-55 టాపిక్ ఫర్ టుడే, 9-00అం-వా 9-15 ఉ-వా, 9-30 ప్రకటింపబడును, 9-45 ఎస్.ఎ. మహబూబ్: ఖయాల్, 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణ

హైదరాబాద్ - బి

42.02 మీ (7140 కిలోసై)

మ: 12-30 హైదరాబాదు ఎ వలె, 2-10 వాద్య సంగీతం.

60.12 మీ (4990 కిలోసై)

సా: 5-30 హైదరాబాదు ఎ వలె, 7-00 తె.వా 7-15 హైదరాబాదు ఎ వలె, 7-30 జయభేరి, 7-45 ప్రకటింపబడును, 8-00 ప్రకటింపబడును, 8-50 హైదరాబాద్ ఎ వలె, 9-15 శ్రీతయ్య పద్యాలు, 9-30 హైదరాబాద్ ఎ వలె, 9-45 కె. శాంత, 10-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 వాతావరణ సూచన ప్రసారసమాప్తి, జనగణమన.

హైదరాబాద్—సి

245.9 మీ (1220కిలోసై)

(వివిధ భారతి)

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుధోదయం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 నిరామ సంగీతం, 7-30 గాంధీమార్గం, 7-45 అన్నవరపురామస్వామి: వయొలిన్, 8-00 అం-వా, 8-15హిం-వా, 8-30 హైదరాబాదు వలె.

మ: 11-45 మాధ్యమిక పాఠశాలలకు, 12-05 రాష్ట్రగానం, 12-15 వార్తలు-వ్యాఖ్యలు, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి, 1-40 హిం-వా, 1-50 తె-వా.

సా: 5-30 స్థానిక ప్రకటనలు 5-35 హైదరాబాదు వలె, 6-00 పద్యపఠనము, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశము, 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7-00 తె-వా, 7-15 కాప్టెన్ రావుతో పరిచయము, 7-30 జయభేరి, 7-45 ఫిల్మ్ సంగీతం, 8-00 సాహిత్య నందిని స్త్రీయకవిత: గుర్రం జాషువా. వేదుల సత్యనారాయణ శాస్త్రి, 8-15 అన్నవరపురామస్వామి: వయొలిన్, 8-55 టాపిక్ ఫర్ టుడే, 9-00 అం-వా, 9-15 సంగీతకచేరి, 10-30 అం-వా, 10-35 వాతావరణసూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

నల్గొండ జిల్లాలో వర్షాలు లేకకాటుక పరిస్థితి

జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పురుషోత్తమరెడ్డి ప్రకటన

నల్లగొండ, ఆగస్టు 25

నల్లగొండ జిల్లా కాంగ్రెసు సంఘ అధ్యక్షులు శ్రీ వి. పురుషోత్తమరెడ్డి గారు ఈ దిగువ ప్రకటన చేస్తున్నారు.

"నల్లగొండ జిల్లాలో యిప్పటివరకు చెప్పుకోదగిన వర్షం పడనందున మామ పరిస్థితులు ఘోరంగానవి చాలా ప్రాంతాలలో పునాస పైర్లు వేయుటకు అవసరమయిన వర్షము పడలేదు. వేసిన చోట వర్షాలు లేనందున పైర్లు ఎండిపోయినవి ఆదివరి పైరుల పరిస్థితిమరీ అధ్వాన్నముగా యున్నది. ఆసిపు నెహరు, మూసీడిండి మున్నగు ప్రాజెక్టులలోకి నీరు అవసరముగా వచ్చినందున యింతవరకు పరినాట్లు పూర్తి కాలేదు కేవలం వర్షాధారాలయిన చెర్వులు, కుంటలలోకి ఏ మాత్రము నీరు రానందున వాటికింద తరి భూములు యింతవరకు నేవ్యంకాలేదు వర్షాలు లేక బావులలో నీరు దొరకని కారణముగను డిసెల్ కిరోసిన్ ఆయిల్ కొరత కారణముగాను బావుల కింద ఆయిల్ ఇంజనులద్వారా సేద్యము చేసిన పరిపాలాలు కూడా చాలా చోట్ల ఎండిపోవడం జరిగింది. పశువులకు మేత కూడా దొరకక చాలా యిబ్బంది యగుచున్నది. వాట్లు పడుతున్న ఈ తరుణంలో రసాయనిక ఎరువుల అవస్యకత ఎంతో ఉండగా అవసరాలకు తగినంతగా, పరిమైన పద్ధతిలో ఎరువులు లభించుటలేదు జిల్లా కేంద్రమయిన నల్లగొండలోను ఇతర తాలూకా కేంద్రములలోను, ఇతర చౌకులలోను, బజారులలో నియ్యము దొరుకుటలేదు.

పై విషయాలను జాగ్రత్తగా పరిశీలించి జిల్లాలో ఉన్నకరువు పరిస్థితుల దృష్ట్యా ఈ జిల్లాకు యితోధికంగా డీసెల్, కిరోసిన్ నూనెలను రసాయనిక ఎరువులను సరఫరా చేయించవలసినదిగాను, ప్రభుత్వ గోదాములనుండి నియ్యము, గోధుమ, జొన్నలుమున్నగు ఆహార పదార్థాలను చౌక దుకాణాలద్వారా అమ్మించే యేర్పాటు చేయవలసినదిగాను ప్రభుత్వాన్ని కోరుతున్నాను."

బర్డు అండ్ కంపెనీపై కోటిన్నర జుర్మానా విధింపు

విదేశీ మారకద్రవ్య నిబంధనల ఉల్లంఘనకు ప్రతిఫలం

కలకత్తా, ఆగస్టు 25

బర్డు అండ్ కంపెనీ అనే వ్యాపార సంస్థ దాని అనుబంధ సంస్థలు, అసలు సరుకుల ధరకన్న తక్కువ ధరలను బిల్లులో వ్రాయటం ద్వారా విదేశీ మారకనియమాల్ని ఉల్లంఘించారన్న నేరం రుజువయింది. కేంద్ర కస్టమ్స్ ఎక్సయిజుశాఖ డైరెక్టర్ 16585000 రూపాయలు జరిమానా విధించారు ఇటువంటి నేరాలకు ఇంత పెద్దమొత్తం లోగడ ఎప్పుడూ జరిమానారూపంలో వసూలుచేయలేదు.

1963 వ సంవత్సరంలో నేరానికి సంబంధించిన వత్రాలు కంపెనీ ఆవరణలో పట్టుబడినవి.

పాకిస్తాన్ గ్రామంపై భారత సేనల శతఘ్నివర్షం

20 మందిచనిపోగా 15 మంది గాయపడినారట

రావల్పిండి, ఆగస్టు 25

కాశ్మీర్‌లోని భారతసేనలు పశ్చిమ పాకిస్తాన్‌లోని గజ్రాత్ అను జిల్లాలో ఒక గ్రామంమీద శతఘ్నివర్షం కురియగా 20 మంది చనిపోయారనీ, 15 గురు గాయపడినారనీ పాకిస్తాన్ జనరల్ హెడ్ క్వార్టర్స్‌నుండి ప్రకటించబడింది.

ఈగ్రామం పాకిస్తాన్ భూభాగంలో సరిహద్దులకు మైలుదూరాన ఉన్నదట

భారతసేనలు అరగంటసేపు ఈగ్రామము మీద శతఘ్నివర్షం కురిసిందని పాకిస్తాన్ తెలిపింది.

ఈ సంఘటనపై పాకిస్తాన్ ప్రభుత్వము ఐక్యరాజ్యసమితి పరిశీలకులకు ఫిర్యాదుచేసిందట భారత ప్రభుత్వానికి కూడా తీవ్రాక్షేపణ పంపబడిందట.

స్వయం సమృద్ధిని సాధించేవరకూ ఆహార ధాన్యాల దిగుమతి

తప్పకపోవచ్చని కేంద్ర ఆహార ఉప మంత్రి భావన

కొత్తఢిల్లీ, ఆగస్టు 24

1965వ సంవత్సరంలో బి దారుటన్నుల గోధుమలను దిగుమతిచేసుకోదలచినట్లు కేంద్రాహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రశ్నోత్తరాల సమయములో నేడు లోకసభలో వెల్లడించారు.

పి యల్. 480 కింద దిగుమతి అయ్యే ధాన్యం రవాణా ఛార్జీలను దాలర్లలో చెల్లించాలి అన్న నిబంధనను సడలించమని, తాము అమెరికా ప్రభుత్వాన్ని కోరామని, కానివారు అందుకు సమ్మతించలేదని కూడా ఆయన చెప్పారు.

ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ డి. ఆర్. చవాన్ ఒక ప్రశ్నకు సమాధానము తెలుపుతూ, దేశంలో వరుసగా రెండు సంవత్సరాలు పంటలు సక్రమముగా పండకపోవటంచేత, కేంద్ర ప్రభుత్వ గోదాములలోని ధాన్యం అధిక పరిమాణంలో సరఫరా చేయవలసి వచ్చినదని అందుచేత 1964వ సంవత్సరం, ఫిబ్రవరి నుండి గోదాము నిల్వలు త్వరగా తరిగాయనిచెప్పారు. ప్రజాసరఫరాలకు చాలినంత ధాన్యం వచ్చేంతవరకూ, ఇలా కేంద్ర నిల్వలు ఖర్చుకాక తప్పదన్నారు.

పెద్దయెత్తున ధాన్యం దిగుమతి చేసుకోడానికి అనువుగా, తరచు కొన్ని దేశాలతో ఒప్పందాలు చేసుకొంటున్నామని కూడా ఆయన అన్నారు.

×—×

ప్రసార కేంద్రంగా కడప రిలే కేంద్రము అభివృద్ధి

వాలుగో ప్రణాళికలో జరిపే ఆలోచన ఉన్నట్లు శ్రీమతి ఇందిరా గాంధి

న్యూఢిల్లీ, ఆగస్టు 24

కడపలో ప్రస్తుతం హైదరాబాద్ - విజయవాడ రేడియో కేంద్ర కార్యక్రమాల రిలే స్టేషన్‌గా ఉన్న ఆకాశవాణి కేంద్రాన్ని పూర్తిగా సొంత కార్యక్రమాల్ని ప్రసారం చేయగల కేంద్రంగా మార్చే విషయం ప్రభుత్వ ఆలోచనలో ఉన్నట్లు నేడు రాజ్యసభలో సమాచార మంత్రిణి శ్రీమతి ఇందిరా గాంధి చెప్పారు.

కడప ఆకాశవాణికేంద్రం అభివృద్ధి నాల్గో ప్రణాళికలో జరుగుతుందట.

అగర్తలలో ట్రాన్స్‌మిటర్, రిసీవింగ్ కేంద్రాల భవనాల నిర్మాణాలు కొనసాగుతున్నాయనీ ఈ ఆకాశవాణి కేంద్రం 1966 మధ్యప్రాంతములో ప్రారంభింపబడవచ్చుననీ కూడా ఆమె తెలిపారు.

పాకిస్తాన్‌లోకి మాస్టర్ తారసింగ్ ప్రవేశం

అమృత్‌సర్, ఆగస్టు 25

అకాలీ దల్ నాయకులు మాస్టర్ తారాసింగ్ నిన్న వాఘా సరిహద్దును దాటి పశ్చిమ పాకిస్తాన్‌లోకి ప్రవేశించారు. పాకిస్తాన్‌లో వున్న నంకానా సాహెబ్ అనేచోట సిఖుల మత ఉత్సవం జరుగుతున్న సందర్భంలో తారాసింగ్ వచ్చారు. ఈ నంకానాసాహెబ్ అనేచోటనే గురునానక్ జన్మించారు

మాస్టర్ తారాసింగ్ సరిహద్దును దాటగానే పాకిస్తాన్ విలేఖరులు ఫోటో గ్రాఫర్లు, పాకిస్తానీ మిత్రులు ఘన స్వాగతం ఇచ్చారు. తారాసింగ్ వేళ్ళ తిరిగి రావడానికి పాక్ ప్రభుత్వం మోటారు కారును కూడా సమకూర్చింది.

రాష్ట్రంలో సగటున రోజూ రెండు హత్యలు

రెండుగంటలకొక అగ్నిప్రమాదం కూడా

హైదరాబాద్, ఆగస్టు 25

1964సం.లో రాష్ట్రంలో మొత్తం 884 హత్యలు జరిగాయి. సగటున రోజుకు రెండు హత్యలు జరిగాయని పై లెక్క ప్రకారముగా స్పష్టమవుతున్నది. 1961-62 ఇంకా 1963 సంవత్సరాలలో కూడా దాదాపు పై మొత్తంలో హత్యలు జరిగాయి. ఆ సంవత్సరంలో వరుసగా 840, 886 హత్యలవరకు చేయబడ్డాయని తెలుస్తున్నది.

ఎప్పటిలాగానే గత సంవత్సరము కూడా హత్యలుజరగడంలో పైచేయి కర్నూలుజిల్లాదే ...అక్కడ మొత్తము 106హత్యలు జరుగగా రెండోవరుసగా గుంటూరులో 77 హత్యలు జరిగాయి.

ఇలాగే అగ్నిప్రమాదాలు కూడా సగటున రెండుగంటలకొకటి చొప్పున జరిగినట్లు 64-65లెక్కల్నిబట్టి తెలుస్తున్నది. గత సంవత్సరం 4164 అగ్నిప్రమాదాలు సంభవించాయి.

ఏడు భాషలలో ఖగోళయాన విజ్ఞాన నిఘంటువు

న్యూఢిల్లీ, ఆగస్టు 25

1961 లో జోసెఫ్ క్లెజ్కా చెకోస్లొవాక్ ఖగోళ శాస్త్ర నిఘంటువును ప్రచురించిన తరువాత అంతర్జాతీయ ఆస్ట్రోనాటికల్ ఫెడరేషన్ వారు ఏడు భాషలలో ఖగోళయాన విజ్ఞాన నిఘంటువును తయారుచేయవలసిందని చెకోస్లొవాకియాను కోరారు. చెకోస్లొవాక్ శాస్త్ర విజ్ఞానపరిషత్తువారి ప్రచురణాలయం ఈ నిఘంటువును రెండేళ్లలో ఇంగ్లీషు, రష్యన్, జర్మన్, స్పానిష్, ఇటాలియన్, ఫ్రెంచి, చెక్ భాషలలో ప్రచురిస్తుంది.

కల్పా సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు

ఫోన్ నెంబరు 42262

25-8-1965

తెల్లజొన్నలు	70-80
పచ్చజొన్నలు	65-68
పసుపు	102-108
కందులుపెద్దవి	90-95
చిన్నకందులు	80-88
పెసళ్లు	78-88
మినుములు	68-78
శనిగలు	140-145
ఉలవలు	66-68
బెల్లం	38-48
నూనె	81-81-54
మక్కజొన్నలు	58-54
మిరపకాయలు	160-220
చింతపండు	164-220
ఉల్లిగడ్డ	18-25
బన్సీగోధుమలు	125-135
కుసుమలు	80-84
నువ్వులు	150-166
ఆముదాలు	88-91
పత్తిగింజలు	60-61
ధనియాలు	200-210
తయిదలు	54-56

నేటి రాత్రి

చక్రధర ఫిలిమ్స్:

తుపాకి పిల్ల

(తెలుగు)

తా॥ మనోహర్, రామ్‌దాస్, మోహన్, ఇందిరాదేవి.

దర్శకత్వం:

జి. విశ్వనాథం

సంగీతం:

వెంట్యాల శ్రీనివాసరావు

రాహత్ - ముషీరాబాద్

ఆటలు: 6-00, 9-30

రీగల్ - హైదరాబాద్

ఆటలు: 6-30, 9-30

—విజయ రిలీజ్

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

టెండర్ నోటీసు

దిగువ సుదాహరించిన తయారీల వాహనములు "యథాస్థితి" పద్ధతి పైన అమ్మకముకు లభించును. వాహనములు తనిఖీ చేసుకోవచ్చును.

I డ్రాప్ వాహనములు 14

II బెడ్ ఫోర్డు వాహనములు 15

ఖాళీ టెండర్ ఫారములు పర్చేజ్ ఆఫీసర్ (జనరల్) ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. ముషీరాబాద్, హైదరాబాద్-20 నుండి రు 5-00 చెల్లించి పొందవచ్చును. టెండర్ ఫారములు 27-8-65 నుండి 15-9-65 మధ్యన లభించును. పూర్తిచేసిన టెండర్లు 16-9-65 సా॥ 14-30 గం॥ తీసుకొని ఆదేరోజు సా॥ 15-0 గం॥ తెరువబడును. టెండర్లు తెరచే సమయంలో టెండరుదార్లు లేక వారి ప్రతినిధులు హాజరు కావచ్చును.

ముషీరాబాద్ హైదరాబాద్-ఆం.ప్ర. } వి. పి. రామారావు ఐ. ఎ. ఎస్. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

నేడే చూడండి! నేడే చూడండి!

శోభనాచల వారి:

"కిలుగు ఇం"

సంగీతం: ఘంటసాల

తా: ఎ. నాగేశ్వరావు, అంజలీదేవి, రేలంగి, కనకం.

రాజేశ్వర్ - సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

10వ జయప్రదమైన సంయుక్త వారం

పద్మనాభం సమర్పించు రేఖా అండ్ మురళీ ఆర్ట్స్:

దేవత (తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, సావిత్రి, పద్మశ్రీ నాగయ్య, నిర్మల, పద్మనాభం, గీతాంజలి, మాస్టర్ మురళి (ఝాన్సి ది డాగ్), వంగర.

సాగర్ హైదరాబాద్ — అంజలి సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-15, 6-00, 9-30

—వాడి రిలీజ్

14వ మహత్తరమైన (సోలో) వారం

బసంత్ - హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

—వాడి రిలీజ్

10వ సోలోవారం

దీపక్ మహల్ హైదరాబాద్

రోజు 3 ఆటలు: 2-15, 6-00, 9-30

నేడే చూడండి నేడే చూడండి

కుటుంబములకు అత్యుత్తమ సన్నివేశాన్నించే చిత్రం

గంగా చిత్రా సమర్పించు:

చాంద్ ఔర్ సూరజ్

తా॥ అశోక్ కుమార్, ధర్మేంద్ర, నిరూపరాయ్, తనూజ ధుమల్, నజీర్, అనిత్ సేన్, జానీవిస్కీ, మధుమతి, తరుణ్ బోస్.

నిర్మాత, దర్శకుడు: దులాల్ గుహ

సంగీతం: సలీల్ చౌదరి

రాయల్ హైదరాబాదు — మినర్వా సికింద్రాబాదు

ప్రతిరోజు 3 ఆటలు: 2-15, 6-30, 9-30

శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్



కష్టించి, కృశించిన కృషీవలుడు సారముడిగిన మడిదున్నుటం- ఇదీ, నేటి భారతీయ రైతు స్థితి. వర్షాలను ఎంతమాత్రం నమ్మడానికి వీలు లేనందున అతడు సర్వదా దైవ ప్రార్థనలోనే వుంటాడు.

వ్యవసాయ పద్ధతులను మార్చి వేయటం ప్రణాళికలో ఒక భాగం. ఎరువులు భూమిని సారవంతం చేస్తాయి. అనావృష్టి జరిగే పరిస్థితుల ఫలితంగా మేలురకం విత్తులు లభ్యమౌతున్నాయి. నమ్మకంలేని వర్షాలను, ఉరకలెత్తి, కట్టలు తెంచుకొని ప్రవహించే నదీనదములు ఇరిగేషన్ ప్రాజెక్టులతో నిరోధించబడుతున్నందున రోజురోజుకు నీటి పారుదలకింద పండే భూమి వైశాల్యం పెరుగుతున్నది.

వ్యవసాయమే మన ఆర్థిక విధానానికి జీవగర్ర

DA-65/172

టోక్యోలో అంతర్జాతీయ సాంస్కృతిక చలన చిత్రోత్సవాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 25

ఈ సంవత్సరము అక్టోబరు మాసములో టోక్యోలో జరుగనున్న అంతర్జాతీయ సాంస్కృతిక చలన చిత్రోత్సవాలలో పదర్శించేందుకుగాను భారత దేశమునుంచి ఫిల్మ్స్ డివిజన్ నిర్మించిన రెండు డాక్యుమెంటరీ చిత్రాలు పంపడము జరిగింది.

ప్రకటన

ఇందుమూలమున సమస్త జనులకు తెలియజేయునదేమనగా జియాగూడలో మల్లన్న గుడివెనుకవున్న ఇంటి నెం. 13-8-697 ను దుందిగల్ల లక్ష్మీనారాయణ, తండ్రి పోచన్న మరియు అనంతమ్మ భర్త పోచన్నగార్ల నుండి కొనుటకు నిశ్చయించి బయానా తెల్లించబడినది. కావున పైన పేర్కొన్న యింటికి ఎవరికయిన వివిధమైన ఆక్షేపణవున్నయెడల అట్టివారు తమ ఆక్షేపణలను ప్రకటన తేదీనుండి 8 రోజుల లోపు దిగువ అడ్డనుకు తెల్పగలరు. గడువు దాటిన తర్వాత ఎట్టి ఆక్షేపణలు చెల్లవు.

ఇట్లు,
ఇ. సక్కుబాయి
భర్త: సత్యనారాయణ,
ఇంటి నెం. 2-88,
దర్గాహుసేన్ శ్వాలి గోల్కొండవద్ద,
హైదరాబాద్-ఆం.ప్ర

శ్రీ భూపేశ్ గుప్త రాజీనామా ఉపసంహరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 25

భారతమితవాద కమ్యూనిస్టుపార్టీ కేంద్రవర్గమునుండి, సెక్రెటేరియట్ నుండి తన సభ్యత్వాలకు రాజీనామా ఇచ్చిన శ్రీ భూపేష్‌గుప్త ఆ రాజీనామాను ఉపసంహరించుకున్నారు. పార్టీ నాయకత్వాన్ని విమర్శిస్తూ ప్రతిపాదించిన సుదీర్ఘ మెమోరాండాన్ని కూడా ఆయన ఉపసంహరించుకున్నారు.

పార్టీ అధ్యక్షుడు శ్రీ డాంగే, కార్యదర్శి శ్రీ చండ రాజేశ్వరరావులు రాజీనామా లిస్తామంటున్నారట కదా అన్న ప్రశ్నకు పార్టీ ప్రతినిధి ఒకరు జవాబిస్తూ అదంతా నీలి వార్త అన్నారు.

ఆంధ్రసారస్వత పరిషత్తు పాశ్చాత్య కళాశాల

హైదరాబాదు, ఆగస్టు 25

ఆంధ్ర సారస్వత పరిషత్తు పాశ్చాత్య కళాశాలపారితోషికోత్సవం ఆర్థికమంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డిచే శుక్రవారము 27 వ తేదీ సాయంకాలము ఆరుగంటలకు ఆంధ్ర సారస్వత పరిషత్తు భవనములో జరుపబడుతుంది. తెలుగు డిప్. ఓ.యల్., బి.ఓ.యల్ తరగతులను ఇందులో నిర్వహిస్తారు. డా॥ దివాకర్ల వేంకటావధాని పాల్గొంటారు. అధ్యాపకులను శ్రీ పరిపెల్ల విశ్వనాథశాస్త్రి పరిచయం చేస్తారు.

జనరల్ నిమ్మోకు ఉథాంట్ పిలుపు: రాల్ఫ్‌బంచ్ దౌత్యానికి స్వస్తి

ఐక్యరాజ్య సమితి, ఆగస్టు 25

భారత-పాకిస్తాన్ దేశాలు పెట్టిన షరతుల దృష్ట్యా రాల్ఫ్‌బంచ్ దౌత్యం ఇప్పట్లో ఏమీ సాధించలేదనే భావముతో, ఆ ప్రయత్నాన్ని తాము విరమించుకున్నట్లు ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నిన్న ప్రకటించారు.

కాశ్మీరు ఘటనలు శాంతికి ప్రమాదము తెచ్చేంత తీవ్రంగా పరిణమించాయని, అందుచేత అచ్చట పరిస్థితులను నివుములుగా తెలుసుకొనుటకు కాశ్మీరులో ఐక్యరాజ్య సమితి పరిశీలకుల బృంద నాయకుడు జనరల్ నిమ్మోను వెంటనే కావలసినదిగా తాము కోరినట్లు ఉథాంట్ ప్రకటించారు.

కాల్పుల విరమణ ఒప్పందం అతిక్రమించబడుతున్నదయనిజనరల్ నిమ్మోతమకు నివేదించారని, ఉభయప్రభుత్వ ప్రతినిధులను పిలిచి, పరిస్థితి మరింత విషమించకుండా తీసుకొనవలసిన చర్యల గూర్చి వారితో చర్చించి కాల్పుల విరమణ రేఖ ప్రాంతములో శాంతి నెలకొనేట్లు చేయాలని తాము ప్రయత్నిస్తున్నామని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి వెల్లడించారు.

రాల్ఫ్‌బంచ్ రాక మీద భారత, పాకిస్తాన్ దేశాలు ప్రతిపాదించినషరతు లేమిటో వివరించుటకు అధికార ప్రతినిధి నిరాకరించారు.

కాశ్మీర్ వివాద పరిష్కారములో, ఐక్యరాజ్య సమితి కార్యదర్శి ప్రతినిధిగా రాల్ఫ్‌బంచ్ వ్యవహరించాలని "ఐక్యరాజ్య సమితి నిర్ణయాలను పాటించని" కారణ ప్రభుత్వ చర్యలను పరిశీలించాలని పాకిస్తాన్ షరతు పెట్టినట్లు అభిజ్ఞవర్గాల వారంటున్నారు.

కాశ్మీరు సంఘటనల మీద ఐక్యరాజ్య సమితికి అందచేయబడిన జనరల్ నిమ్మో నివేదికను ప్రకటించాలని, రాల్ఫ్‌బంచ్ కాల్పుల విరమణ రేఖ ఉల్లంఘనా విషయాలనే పరిశీలించి ఆ ప్రాంతాలలో శాంతి నెలకొల్పు ప్రయత్నించాలిగాని, మరెట్టి రాజకీయ విషయాల్ని ప్రస్తావించరాదని భారత ప్రభుత్వం కోరినట్లు ఈ వర్గాల వారు భావిస్తున్నారు.

అమెరికా ఆశాభావం

కాశ్మీరు వివాదాన్ని భారత, పాకిస్తాన్ దేశాలు శాంతియుతముగా పరిష్కరించుకుంటాయన్న ఆశాభావాన్ని అమెరికా విదేశాంగశాఖ వెలిబుచ్చింది.

అమెరికా ప్రభుత్వ పక్షాన మధ్యవర్తి పరిష్కార ప్రయత్నాలు జరుగుతున్నట్లుగాని, సోవియటు ప్రధాని కోసిగిన్ మధ్యవర్తిత్వం నెరపుటకు తమ సంసిద్ధతను వెల్లడించిన విషయంగాని తమకు తెలియదని అమెరికా విదేశాంగశాఖ ప్రవక్తశాఖాధికారి ప్రకటించారు.

మెహతా సమాలోచనలు

ఇంగ్లండులోని భారత హైకమీషనర్, కామన్వెల్తు వ్యవహారాల కార్యదర్శి ఆర్థర్ కాటమ్‌లీతో అరగంటకాలం కాశ్మీరు విషయమై లండనులో సమాలోచనలు జరిపారు.

అఫీషియా యాత్ర ముగించుకుని వచ్చిన కాటమ్‌లీ ఆహ్వానంపై శ్రీ మెహతా వారిని కలుసుకొన్నట్లుమన రాయబార కార్యాలయం వారు ప్రకటించారు వీరి కోరికపై కాశ్మీరుఘటనల వివరాలను శ్రీ మెహతా నివేదించినట్లు అభిజ్ఞవర్గాలవల్ల తెలుస్తున్నది.

భారతకమ్యూనిస్టుపార్టి తీర్మానం

భారత-పాకిస్తాన్ దేశాల మధ్య నిర్యుద్ధ ఒప్పందం కుదురుటకు అన్ని వివాదగ్రస్త విషయాలు పరిష్కరించబడుటకు పాకిస్తానులోని ప్రజాస్వామిక శక్తులు సహకరిస్తాయన్న ఆశాభావాన్ని భారత కమ్యూనిస్టు పార్టి (మితవాద వర్గం) నిన్న అంగీకరించిన తీర్మానాలలో వెల్లడించింది.

భారత ప్రభుత్వ శాంతి కాముకతను బహిరంగముగా ఆయూబ్ నియంత స్వీకరిస్తే ప్రజలు తగిన గుణపాఠాన్ని చెప్పగలరని తీర్మానం హెచ్చరించింది. కాశ్మీరు సరిహద్దును సర్వశక్తులమధారలోనికి రక్షించాలని చెబుతూ విదేశీ ఆయుధ సామగ్రిపై ఆధారపడటము ప్రమాదకరమని సూచించారు.

పాకిస్తాన్ ప్రభుత్వపు భారత వ్యతిరేక చర్యలను జలవరచే చైనా అవకాశవాద వైఖరిని ఈ తీర్మానములో నిరసించారు. సోవియటు, ఇతర పోషిస్తు దేశాల భారతమిత్రత్వ వైఖరిని హర్షించారు.

నగరంలో నేడు

భారత రిజర్వు బ్యాంకు మాజీ గవర్నరు శ్రీ హెచ్.వి.ఆర్. అయంగార్ నేటి సాయంత్రము 6 గంటలకు ఫెస్క్లబ్‌లో ఇష్టాగోష్ఠి సమావేశములో పాల్గొంటారు.

ఢిల్లీరవాణాసంస్థ ఎదుర్కొంటున్న ఇబ్బందులు

రవాణామంత్రిత్వశాఖ సంప్రదింపుల సంఘ సమావేశంలో చర్చ

న్యూఢిల్లీ ఆగస్టు 25

కేంద్రరవాణా మంత్రిత్వశాఖకు చెందిన ఇష్టాగోష్ఠి సంప్రదింపులసంఘ సమావేశంలో ఢిల్లీరవాణావ్యవస్థ ఎదుర్కొంటున్న ఇబ్బందులూ, సమస్యలూ చర్చకువచ్చాయి. యీ సమావేశానికి కేంద్ర రవాణామంత్రి, శ్రీ రాజ్‌బహదూర్ హాజరయ్యారు. రవాణాశాఖ ఉపమంత్రి, శ్రీ అహమద్ మొహియుద్దీన్ యీ చర్చలలో పాల్గొన్నారు.

హల్దియా పోర్టుకు సంబంధించి పరిశీలన జరిపినబృందం నివేదికను నిశితపరచడమయిందనీ, త్వరగా అప్పుమంజూరుచేయవలసిందని కోరుతూ ఆ నివేదికను ప్రపంచబ్యాంకుకు తృటిలోనే పంపడం జరుగుతుందని మంత్రి తెలియచేశారు. ఇలోగా స్థలం స్వాధీనపరుచుకుని కార్యక్రమమూ, సమగ్ర పథకాలను రూపొందించే కార్యక్రమమూ తుదకుగా సాగుతున్నాయనీ అయన అన్నారు.

నౌకల నిర్మాణపు ఖర్చులను తగ్గించేందుకు విశాఖపట్టణంలోని నౌకా నిర్మాణకేంద్రం అనేక చర్యలను తీసుకోవలసిందనీ, యీ చర్యల ఫలితంగా, నౌకల అమ్మకంద్వారా కొద్ది పాటిలాభం రావచ్చునని ఆశింపబడుతోందనీ శ్రీ రాజబహదూర్ అన్నారు.

నేతు సముద్రం పోర్టుకు సంబంధించి ఆర్థిక, సాంకేతిక సమస్యలపై పరిశీలన సాగుతోందనీ, ఆ బృందాల నివేదికలు అందినతరువాత చర్య తీసుకోబడుతుందనీ, యీ లోగా ప్రాథమిక కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రత్యేక ఇంజినీరింగు విభాగం ఏర్పాటు చేయబడిందనీ మంత్రి వెల్లడించారు.

అగ్రానికు సమీపాన యమునా నదిపై వంతెన నిర్మాణంలో నాలుగో వంతుపైగా పని పూర్తయిందనీ, 1966 జూలై కెలా ఖరు నాటికి సుమారు 10 లక్షలసొమ్ము ఖర్చయిందనీ కేంద్ర మంత్రి తెలియచేశారు.

కరీంనగర్ జిల్లాలో పంటల పరిస్థితి

నివేదికలు పంపాలని కలెక్టర్ ఆదేశం

కరీంనగర్, ఆగస్టు 25

కరీంనగర్ జిల్లాసమైక్యతా సంఘం జిల్లాకలెక్టర్ శ్రీ డి. జగోరా అధ్యక్షతన ఈనెల 30 వ తేదీన సిరిసిల్లా బ్లాక్‌కు చెందిన మానేరులో సమావేశమైంది.

ప్రారంభంలో కలెక్టర్ జిల్లాలోని వివిధ ప్రదేశాలలో వర్షాల పరిస్థితిని గురించి పంటల పరిస్థితుల్ని గురించి నివేదికలు పంపుమని అధికారుల్ని ఆదేశించారు.

జాతీయపాడుపధకం కార్యక్రమాన్ని కూడ ఆయన సమీక్షించారు. రైతులకిచ్చిన ఋణములను, అడ్వాన్సులను వెంటనే వసూలు చేయాలనీ, సాధ్యమైనంత ఎక్కువ మందిని హోంగార్డ్సులో చేర్చాలనీ, మధ్యాహ్న భోజనముల పథకము చక్కగా నెరవేర్చాలనీ ఆయన ఉద్యోగస్థులను అభ్యర్థించారు.

ఐ.సి.యస్.డబ్ల్యు. కరీంనగర్ శాఖ అధ్యక్షురాలు శ్రీమతి డి.నీరాజారావు కరీంనగర్ పంచాయత్ సమితి సమర్పించిన మానకొండూరు గ్రామంలో ఈనెల 14వ తేదీన హరిజన బాల బాలికల శిశుపోషణ కేంద్రమునకు ప్రారంభోత్సవము జరిపారు. ఈ శిశుపోషణ కేంద్రము ఐ.సి.యస్.డబ్ల్యు. వారినే నిర్వహించబడును, దీనికి గాను ఒక శిక్షకురాలు, ఒక దాయి యేర్పాటు చేయబడునని, ఈసందర్భమున శ్రీమతి ఐ.వి. చలపతిరావు, శ్రీమతి తెక్కలమ్మ కరీంనగర్ జిల్లా పౌర సంబంధాల ఉద్యోగి పాల్గొంటారు.

హిందీ మహా విద్యాలయములో సెప్టెంబరు 6వ తేదీనుంచి తరగతుల ప్రారంభం

హైదరాబాదు, ఆగస్టు 25

ఫిబ్రవరి 66లో జరుగు దక్షిణ భారత హిందీ ప్రచారసభ పరీక్షలకు విద్యార్థులకు శిక్షణ ఒసంగుటకు సెప్టెంబరు, ఆరవ తేదీనుంచి సభ తరపున నడచుచున్న హిందీ మహా విద్యాలయము, హనుమాన్‌గంజ్, సుల్తాన్ బజార్ హైదరాబాదులో తరగతులు పునః ప్రారంభింపబడును.

విద్యా రంగంలో రాజకీయాల ఆధిక్యం

వైస్‌ఛాన్సలర్లు నిర్దుష్టంగా ఉంటే విద్యార్థి అలజడులు ఉండవని శ్రీ ఎం.సి. చాగ్లా

న్యూఢిల్లీ, ఆగస్టు 25

కొన్ని విశ్వవిద్యాలయాలకు వైస్‌ఛాన్సలర్ల నియామకాలు విద్యార్థుల దృష్ట్యా జరుగక పోవడము విచారకరమేనని నేడు లోకసభలో కేంద్ర మంత్రి శ్రీ ఎం.సి. చాగ్లా అన్నారు. కొందరు వైస్‌ఛాన్సలర్ల నియామకాలు వారి విజ్ఞానపారమ్యాన్ని బట్టికాక రాష్ట్రాలలో వారికిగల రాజకీయ పాత్రల్యాన్ని బట్టి జరిగిన మాట నిజమేనా అని శ్రీ భగవత్ ఝా ఆజాద్ ప్రశ్నించారు.

కేంద్రాధీనంలోని నాలుగుయూనివర్సిటీలను తప్ప మిగిలిన వాటన్నింటికీ రాష్ట్రవిద్యామంత్రులపలహాలపై ఆయా ఛాన్సలర్‌లు వైస్ ఛాన్సలర్‌లను నియమిస్తుంటారనీ వైస్ ఛాన్సలర్ గట్టిగా నిర్దిష్ట విధానాన్ని అనుసరిస్తే విద్యార్థులలో క్రమశిక్షణ తప్పకుండాఉంటుందని శ్రీ చాగ్లాఅన్నారు విద్యారంగంలో రాజకీయాలెక్కువైపోయాయని శ్రీ డి.సి. శర్మ విమర్శతో శ్రీ చాగ్లా ఏకీభవించారు. దయదలిచైనా యూనివర్సిటీల్ని విద్యార్థుల్ని వారిమానాన వదిలిపెట్టవలసిందనీ మీరెవ్వరేతలలో ఉంచుకోడానికి ప్రయత్నించవలదని అన్నిపార్టీల రాజకీయ నేతలకు విజ్ఞప్తి చేస్తున్నానని కూడా శ్రీ చాగ్లా అన్నారు.

కాశీ హిందూ విశ్వవిద్యాలయం అనే పేరులో హిందూపదం ఉండాలా అక్కరలేదా అనే విషయమై కాసేపు స్పీచ్ ఇవ్వదలుచుకోలేదని సభవారి ఇష్టానికే వదులుతున్నానని కూడా ఆయన ప్రస్తావించారు. దేశంలో పెరిగిపోతున్న విద్యార్థి అలజడులనుగురించి ఆలోచించడానికి హోం శాఖ, విద్యాశాఖ నిపుణులతో కలసిన సంయుక్త విభాగం ఏర్పాటైనట్లాయన చెప్పారు కూడా.

అమెరికావిమానం కూల్చివేత

సైగాన్, ఆగస్టు 25

గతరాత్రి అమెరికన్ నేవీ సూపర్ సానిక్ ఫాంటమ్ జెట్ ఫయిటర్ విమానాన్ని ఉత్తరవియట్నాంపై ఎగురుకూండగా, ఒక ఉపణి కూల్చివేసినట్టు అమెరికన్ సైనిక ప్రతినిధి నేడు వెల్లడించాడు.

ఉత్తర హానోయ్‌కి 75 మైళ్ళ దూరానవున్న ధానాహోవా అనే రేవుపట్టణంపై మిగతా జెట్ ఫయిటర్ విమానాలకు సహాయంగా ఎగురుతున్న సందర్భంలో ఈ విమానాన్ని కూల్చివేశారు.

గద్వాల్ కళాశాల విద్యార్థి సంఘం

శ్రీ ఎం. వి. రాజగోపాల్ ప్రారంభోత్సవం

గద్వాల్, ఆగస్టు 25

గద్వాల్ ఎం.ఎ.ఎల్.డి ప్రభుత్వ ఆర్ట్సు సైన్సు కళాశాల విద్యార్థి సంఘ ప్రారంభోత్సవం ఈనెల 22వ తేదీన రాష్ట్ర విద్యాశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ యం. వి. రాజగోపాల్ చే జరుపబడింది. గద్వాల్ పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ డి. శేషన్నాథరెడ్డి అధ్యక్షత వహించారు

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ బి. సూర్యనారాయణ స్వాగతోపన్యాసమిచ్చారు.

కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ శ్రీ సి. వి. రామారెడ్డి శ్రీ రాజగోపాల్‌ను పరిచయం చేశారు.

శ్రీ యం. వి. రాజగోపాల్ తన ఉపన్యాసములో విద్యార్థులు కష్టపడి విద్య నభ్యసించవలెనని, క్రమశిక్షణ నలవరచుకోవలెనని కోరుతూ, విద్యార్థులు వారిబాధ్యతలను గుర్తెరిగి దేశక్షేమముకొరకు పాటుపడవలెనే కాని, సమ్మెలుచేసి సంఘ విద్రోహ చర్యలకు పాల్పడరాదని, రాజకీయములలో జోక్యము తీసికోరాదని ఉద్బోధించారు.

ఇంగ్లాండు మొదలగు విదేశములలోని విద్యార్థుల వలెనే మనదేశములోని విద్యార్థులు కూడా వారి సమాజ ప్రమాణములను పెంపొందించుకొని ఆదేశాల స్థాయిని అందుకోవాలన్నారు.

అంతకు పూర్వము యస్. సి. సి. పరీక్షలో ఆయన పరిశీలించారు.

విద్యార్థిసంఘ కార్యదర్శి శ్రీ వి. ప్రభాకరరెడ్డి వందనసమర్పణ చేశారు.

త్వరలోనే పెద్దనగరాలలో చట్టబద్ధమైన రేషనింగ్

రాజ్యసభలో ఆహారమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 25

పెద్దనగరాలలో త్వరలోనే చట్టబద్ధమైన రేషనింగ్‌ను ప్రవేశపెట్టనున్నట్టు నేడు రాజ్యసభలో ఆహార-వ్యవసాయమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం వెల్లడించారు.

ఖచ్చితంగా ఏతేదీన రేషనింగును ప్రవేశపెట్టాలో ఇప్పుడే నిర్ణయించలేమని. పంటలపరిస్థితిని చూసుకొని ఆయా నగరాలలో అవసరమున్నప్పుడే రేషనింగును అమలుచేస్తామని ఆహారమంత్రి చెప్పారు శ్రీ సీతారాం జైపూరియా అడిగినప్రశ్నకు సమాధానమిస్తూ ఆహారమంత్రిపై విషయము తెప్పారు.

శ్రీ కె. చామోదరన్ ప్రశ్నకు ఆహారమంత్రి సమాధానమిస్తూ ఆంధ్రలో బియ్యంలో కల్తీచేయడానికి రాళ్ళనుఉత్పత్తిచేసే ఒక కర్మాగారము వుందనేవియు నిజంకాదని ఖండించారు. అలాగే కలకత్తా వార్తాపత్రికలలో ఈరాళ్ళను ఉత్పత్తిచేయడానికి ఒకసంస్థ జర్మన్ వ్యాపారసంస్థ సహకారాన్ని కోరినట్టు వెలువడిన వార్తలుకూడా నిజంకావని, బియ్యములో కల్తీచేయడానికి ఈరాళ్ళను వాడుతున్నమాట వాస్తవమైనా, ఆ కళ్ళలోనూ ప్రత్యేకంగా ఫ్యాక్టరీ వుండనేమాట అబద్ధమని ఆయన చెప్పారు.

బియ్యంలో పురుగులనుకూడా కలుపుతున్నారా అని శ్రీ ఎ.డి. మణి ప్రశ్నించినప్పుడు అది వాస్తవంకాదని మంత్రి జవాబిచ్చారు.

నాల్గో ప్రణాళికలో టెలిప్రింటర్ల ఉత్పత్తి

న్యూఢిల్లీ ఆగస్టు 25

నాల్గవ ప్రణాళికాంతమునకు మనదేశము మనకు కావలసినన్ని కాక ఇరుగు పొరుగు దేశములు కోరినట్లైనవారికి కూడా ఎగుమతి చేయగలిగినన్ని టెలిప్రింటర్ యంత్రములను తయారు చేయగల స్థితికి రాగలదని కమ్యూనికేషన్ మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా నేడిక్కడ సిలోన్ పోస్టుమాస్టరు జనరలు శ్రీ ఎ.యల్. పెరీరాకు మనదేశములో తయారైన రెండు టెలిప్రింటర్సును బహూకరించు సందర్భమున వెల్లడిచేశారు.

కేంద్రప్రభుత్వపు నిర్వహణలోని హిందూస్తాను టెలిప్రింటర్సు సంస్థ రాలోవు వాలు గేంట్ల లో ప్రస్తుత ఉత్పత్తి కంటె ఆరురెట్లు ఎక్కువ ఉత్పత్తి చేయుటకు తగిన ఒక పెద్ద కార్యక్రమమును తలపెట్టిందని శ్రీ సిన్హా ఈ సందర్భంలో తెలియచేశారు.

మంత్రి శ్రీ చెంచురామానాయుని తిరుపతి వేంకటేశ్వరయాత్ర

హైదరాబాద్, ఆగస్టు 25

గత ఆదివారమునాడు రాష్ట్ర మునిసిపల్ వ్యవహారాల మంత్రిగా ప్రమాణ స్వీకారము కావించిన శ్రీ చెంచు రామానాయుడు రేపు తిరుపతి వెళ్ళి శ్రీ వెంకటేశ్వరునికి తన కర్తవ్యం జరుపు నమర్పించబోతున్నారు.అక్కడి నుండి ఆయన వేపు విశాఖపట్టణం కేంద్రముగా అభివృద్ధి కావించబడుతున్న పోర్టులేకొండలకు వెళ్ళి అక్కడి కార్యక్రమ ప్రగతిని పరిశీలిస్తారు.

నేడు శ్రీ చెంచు రామానాయుడు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని 80 మున్సిపాల్టీల్లో 64 మున్సిపాల్టీలకు ఒకేసారిగా సెప్టెంబరు 28న ఎన్నికలు జరుగుతాయని ఓటు వేసిన వారి వ్రేలిపై గుర్తుంచే పద్ధతి అమలు చేయబడుతుందనీ అన్నారు.

శోభనము తీసికోరాదని ఉద్బోధించారు

ఇంగ్లాండు మొదలగు విదేశములలోని విద్యార్థుల వలెనే మనదేశములోని విద్యార్థులు కూడా వారి సమాజ ప్రమాణములను పెంపొందించుకొని ఆదేశాల స్థాయిని అందుకోవాలన్నారు.

అంతకు పూర్వము యస్. సి. సి. పరీక్షలో ఆయన పరిశీలించారు.

విద్యార్థిసంఘ కార్యదర్శి శ్రీ వి. ప్రభాకరరెడ్డి వందనసమర్పణ చేశారు.

ప్రేక్షకుల కోర్కెపై రేపే సా॥ 2-30 కు మ్యాట్నీతో గొప్ప ప్రారంభం

బాబూ మూవీస్:

మంచి మనసులు

నిర్మాత: సి. సుందరం | దర్శకుడు: ఆదుర్తి | సంగీతం: కె. వి. మహదేవన్

తా॥ వాణిశ్రీ, రాజశ్రీ, జానకి, వాసంతి, రంగారావు, నాగభూషణం, సూర్యకాంతం, నాగభూషణం.

దిల్షాద్ - హైదరాబాద్

ప్రతిరోజు 8 ఆటలు: 2-30, 6-00, 9-30

—శ్రీ థియేటర్స్

9 వ సంయుక్త వారం

పురాణాలు అద్భుతకల్పనలు కావు, ఈ భరతభూమిలో ప్రాచీన జీవనరీతుల చరిత్రలని - ఆసంఘర్షణాత్మక ప్రజాజీవితాన్ని మహోజ్జ్వలంగా మనోహరంగా చిత్రించిన రసఖండం.

రాజలక్ష్మి ప్రొడక్షన్స్:

వీరాభిమన్యు

నిర్మాత: సుందర్‌లాల్ నహాతా-డూండి | దర్శకత్వం: వి. మధుసూదనరావు

సంగీతం: కె. వి. మహాదేవన్

తా॥ ఎన్. టి. రామారావు, శోభన్‌బాబు, కాంచన, జి. వరలక్ష్మి, పద్మనాభం, గీతాంజలి, ఎస్. వరలక్ష్మి.

ప్రభాత్-హైదరాబాద్ | కమల్-హైదరాబాద్

ప్రతిరోజు 8 ఆటలు: 2-15, 5-45, 9-30

ప్యారడైజ్-సికింద్రాబాద్

ప్రతిరోజు 8 ఆటలు: 2-15, 6-00, 9-45

మరియు రాజరాజేశ్వరి-వరంగల్ | రమేశ్-నిజామాబాద్

రేపు ఉదయం ఆటతో గొప్ప విడుదల

ఒకే పర్యాయం..... జీవితంలో ఒకే పర్యాయం మాత్రమే

కావ్యమైన సంగీతం: ప్రముఖ నటవర్గం, మహత్తర సన్నివేశాలతో నిండిన మహోజ్వల గాథ

అత్యుత్తమమైన హాస్యం, కమ్మని వినోదం, కన్నుల పండువైన ప్రణయసన్నివేశాలు

చిత్రించిన అసమానమైన చిత్రం

ఎస్. ముఖర్జీస్ ప్రొడక్షన్స్:

లీడర్

(టెక్నికలర్ & ఫిల్మ్‌లయా స్కోప్)

తా: దిలీప్‌కుమార్, వైజయంతిమాల, జయంత్, నజీర్ హుసేన్, మెర్లిన్, మోతిలాల్.

నిర్మాత: ఎస్. ముఖర్జి | దర్శకత్వం: రామ్ ముఖర్జి | సంగీతం: నౌషాద్

నౌరంగ్ & కమల్ & అజంతా

హైద్రాబాద్ సికింద్రాబాద్

ప్రతిరోజు 4 ఆటలు: 11.30, 2.30, 6.00, 9.30.

మనోహర్

సికింద్రాబాద్

ఆటలు: 10.30. 2.00, 5.30, 9.00

ప్లాన్లు త్రిక్కిరిసిపోవుచున్నవి!
నిరాశచెందక వెంటనే బుక్ చేసుకోండి

అడ్వాన్సు బుకింగ్:

నవరంగ్ కమల్ అజంతా

ఉ॥ 11-0 నుండి 1-0 గం. సా॥ 4-0 నుండి 8-0 గం. వరకు

మరియు ప్రకాష్ గుల్బర్గా | విజై లాతూర్ | హబీబ్ బాంబేడ్

—ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్

Edited Printed and published by N. Narothm Red by M. A. for the Golkonda Publications Ltd at Golkonda Printing Press, Hyderabad (A.P.)